
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## నిబద్ధతతో నా మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నా: పవన్ కల్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.


సంపుటి : 23 | సంచిక : 321 | ది. 21-2-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ఆందోళన వద్దు.. మిర్చి రైతులను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు



**న్యూ ఢిల్లీ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది అనూహ్యంగా మిర్చి ధరలు పడిపోయాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. "మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో ఆలోచించాల్సిన అవసరముంది. మిర్చి రైతులను ఆదుకోవాలి, వారికి మేలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఏ విధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అది కూడా ఐసీఏఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా.. ధర నిర్ణయించే పరిస్థితికొచ్చారు. సాగు ఖర్చులను రియలిస్టిక్‌గా లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత.. దీనిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ధరల స్థిరీకరణ కోసం ఏం చేయాలో ఆలోచిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

**జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు..** "పోలవరం ప్రాజెక్టు గురించి కేంద్రం మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027లోపు ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కృష్ణా జలాల్లో ఏపీ అధిక నీటిని వాడుకుంటుందనే ఆరోపణలు అవాస్తవం. కృష్ణా జలాల్లో ఏపీకి కేటాయించిన మేరకే వాడుకుంటున్నాం. తెలంగాణ, ఏపీలో గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయి. సముద్రంలో కలిసే నీటినే అదనంగా వాడుకుంటున్నాం. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ అమలు గురించి కూడా చర్చించాం. వైకాపా ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు. ఇంటింటికీ నల్లా ద్వారా నీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేం కొత్తగా డీపీఆర్ రూపొందించి జల్‌జీవన్ మిషన్ నిధులు వినియోగించుకుంటాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిగా వినియోగించుకుంటాం. గత ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్ర పథకాల నిధులు వాడుకోలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జగన్.. గుంటూరు మిర్చియార్డుకు వెళ్లారు. కోడ్ అమల్లో ఉంది.. రావొద్దని పోలీసులు చెప్పినా వినలేదు. ఈసీ నిబంధనలు పాటించకుండా మరో వైపు భద్రత కల్పించాలని కోరడం కరెక్ట్‌కాదు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు వివిధ వేదికలు ఉన్నాయి" అని సీఎం అన్నారు.

# అందరికీ వందనాలు "మనవాళ్లిద్దరికే" మోదీ షేక్ హ్యాండ్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** దేశ రాజధాని ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఢిల్లీ నూతన సీఎంగా బీజేపీ నేత రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ మిత్రపక్షాలకు చెందిన కీలక నేతలను బీజేపీ ఆహ్వానించింది. బీజేపీ ఆహ్వానాలతో ఎన్డీఏ మిత్రపక్షాల అధినేతలు అంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారందరికీ వేదికపై వరుసగా కుర్చీలు వేశారు. సరిగ్గా 12.15 గంటలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ వేదిక మీదకు రాగానే.. ఎన్డీఏ మిత్రపక్షాల నేతలంతా లేచి నిలుచుని మోదీకి నమస్కారం చేశారు. ఈ సందర్భంగా అందరికీ వరుసగా నమస్కారం చేస్తూ సాగుతున్న మోదీ.. జనసేన అధినేత,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వద్దకు వచ్చినంతనే ఆగిపోయారు. పవన్ కు నమస్కారం చేయడానికి బదులుగా మోదీ ఆయనకు షేక్ హ్యాండిచ్చారు. అంతే కాకుండా పవన్ తో ఆయన ఒకింత సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి పవన్ సనాతన వస్త్రధారణలో హాజరయ్యారు. ఈ డ్రెస్సింగ్ పైనే పవన్ తో మోదీ సంభాషించినట్లుగా సమాచారం. పవన్ దుస్తులను చూపుతూ మోదీ మాట్లాడగా.. మోదీ మాటలకు పవన్ పడి పడి నవ్విన దృశ్యాలు ఆసక్తి రేకెత్తించాయి. ఇక పవన్ కు షేక్ హ్యాండ్ ఇచ్చిన మోదీ.. ఆయనకు ఇరువైపుల ఉన్న నేతలతో పాటు.. పవన్ వెనుక ఉన్న టీడీపీ యువనేత, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి నమస్కారం పెట్టి ముందుకు సాగారు. ఇక పవన్ కు షేక్ హ్యాండ్ తర్వాత ముందుకు సాగిన మోదీ.. అలా వెళుతూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు నేతలకు నమస్కారం పెడుతూ సాగారు. జేపీ నడ్డా పక్కన నిలబడ్డ టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు వద్దకు వచ్చినంతనే చంద్రబాబుకు నమస్కారంతో పాటుగా మోదీ షేక్ హ్యాండ్ ఇచ్చారు. పవన్ మాదిరే చంద్రబాబుతోనే మోదీ ముచ్చటించారు. చంద్రబాబుకు ఓ పక్క నడ్డా.. మరోవైపున కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఉన్నా.. మోదీ మాత్రం చంద్రబాబుతోనే మాట కలపడం గమనార్హం. మొత్తంగా వేదికపై అంతమంది నేతలున్నా.. ఏపీకి చెందిన చంద్రబాబు, పవన్ లకు మాత్రమే మోదీ షేక్ హ్యాండిచ్చి వారికి తాను ఎంత ప్రాధాన్యం ఇస్తున్నానన్న విషయాన్ని తన చేతల్లో చెప్పారు.

# ఢిల్లీ కేంద్రంగా... చంద్రబాబు, పవన్ లో సడన్ ఛేంజ్

**న్యూఢిల్లీ ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఆర్థికంగా ఉన్న సమస్యలతో కేంద్ర సహకారంపైన భారీగా ఆశ ల పెట్టుకుంది. కేంద్రం ఇప్పటికే అమరావతి, పోలవరంతో పాటుగా ఇతర అంశాల్లోనూ ఆర్థికంగా సహకారం అందిస్తోంది. ఇక.. కూటమిగా కొనసాగుతున్నా, రాజకీయంగా బలం పెంచుకునేందుకు మూడు పార్టీలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయంలో ఢిల్లీ కేంద్రంగా ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.



**ఢిల్లీలో చంద్రబాబు, పవన్..** ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఢిల్లీ నూతన సీఎం గా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఢిల్లీలో కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు, పవన్ భేటీ అయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో పోలవరానికి రూ.12 వేల కోట్లు కేటాయించగా, నిధులు విడుదలపై కేంద్రమంత్రితో చర్చించారు. అలాగే పోలవరం కుడి, ఎడమ కాలువలను 17,500 క్యూసెక్కుల నీటి తరలింపు సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన ఆర్థిక సహాయంపైనా విజ్ఞప్తి చేశారు. అయితే, చంద్రబాబు – పవన్ ఇద్దరూ కలిసి ఢిల్లీ కేంద్రంగా ఏపీ అంశాల పైన కలిసి భేటీ అవ్వటం ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది.

**ఇద్దరూ కలిసి..** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన సమయంలో ఒకరే వెళ్లేవారు. ప్రధానితో సహా పలు శాఖల కు సంబంధించిన అంశాల పైన కేంద్ర మంత్రులతోనూ భేటీ అయ్యేవారు. ఆ తరువాత పవన్ ఢిల్లీ వెళ్లిన సమయంలోనే ఆయనే నేరుగా కేంద్ర మంత్రులతో రాష్ట్ర అంశాల పైన చర్చించారు. కాగా, ఇప్పుడు చంద్రబాబు – పవన్ కలిసి కేంద్ర మంత్రితో పోలవరం అంశం పైన చర్చించారు. కొద్ది రోజులుగా ఏపీలో టీడీపీ – పవన్ మధ్య కొంత గ్యాప్ కనిపిస్తోందని రాజకీయంగా చర్చ సాగుతోంది. పవన్ అస్వస్థతకు గురైన సమయంలో పరామర్శకు చంద్రబాబు ప్రయత్నించగా, పవన్ అందు బాటులోకి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా మంత్రులు – కార్యదర్శుల సమావేశంలో చంద్ర బాబు వెల్లడించారు. అయితే కీలకమైన పోలవరం విషయంలో ఇప్పుడు ఇద్దరూ కేంద్ర మంత్రిని కలవటం తో వారి కూటమి నేతలు ఊపిరి పిల్చుకుంటున్నారు.

# పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్ ల స్థానంలో ఒకటే యాప్
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ!
- పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్!
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్ లో పూర్వ విద్యార్థిసంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ పై సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్ లు, స్టెమ్ ల్యాబ్ లు, స్కూల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్..** ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్ ల స్థానంలో ఒకే యాప్ ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డ్యాష్ బోర్డ్ రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్ లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్ కు ఒక టీచర్ ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు లక్ష కోట్లు : లెక్కలు వివరించిన బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి తెలంగాణకు లక్ష కోట్లు వస్తాయని బండి సంజయ్ తెలిపారు. ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్ లోని మెర్క్యూరీ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ లెక్కలు వివరించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధమని.. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు అని మండిపడ్డారు. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని.. విమర్శించారు. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా అని కాంగ్రెస్‌కు బండి సంజయ్ సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్ధమన్నారు. ప్రధాని హోదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదన్నారు.

# విశాఖపట్నం ఆర్డీఓపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏపిఎంఎఫ్ ఫిర్యాదు



**విజయవాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో జరుగుతున్న అవినీతి, భూ అక్రమాలపై వార్తలు రాసిన 'లీడర్' పత్రిక యాజమాన్యానికి ఆర్డీఓ శ్రీలేఖ వారెంట్ నోటీసు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు ఫిర్యాదు చేశారు. అమరావతిలోని సచివాలయంలో గురువారం రాత్రి ఏపిఎంఎఫ్ బృందం చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ ని కలిశారు. ఆర్డీఓ శ్రీలేఖ చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయని ఢిల్లీబాబు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెచ్చేలా శ్రీలేఖ తన పరిధిలో లేని అధికారాలతో జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని ఢిల్లీబాబు రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆర్డీఓపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి వెంట ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఏపీఎంఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కే. కిరణ్ కుమార్ ఉన్నారు.

# ఫించన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరుగుతుంది

- రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో దివ్యాంగుల ఫించన్ల వెరిఫికేషన్ ఎంతో పారదర్శకంగా జరుగుతున్నదని రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు ఎనిమిది లక్షల దివ్యాంగులకు సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ఇప్పటి వరకూ 1.20 లక్షల ఫించన్ల వెరిఫికేషన్ పూర్తి అయినట్లు తెలిపారు. గతంలోని నియమ నిబంధల ప్రకారమే ఈ ఫించన్ల వెరిఫికేషన్ జరుగుతున్నదని, అర్హులైన ఏ ఒక్కరికీ ఎటు వంటి అన్యాయం జరుగదన్నారు. ఒక జోన్ లోని వైద్యులు మరో జోన్ లో ఈ వెరిఫికేషన్ను ఎంతో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్.ఎస్.ఎం.ఈ.ల సర్వే కూడా ముమ్మరంగా సాగుతున్నదని, ఇప్పటి వరకూ 50 శాతం మేర సర్వే పూర్తయిందని, ఈ సర్వేకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తుది గడువు నిర్ణయించినట్లు మార్చి 15 కల్లా ఈ సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు.

# బండి సంజయ్ కి బిగ్ రిలీఫ్..

- బి ఆర్ ఎస్ పై హాట్ కామెంట్స్ చేసిన సంజయ్ పై ఉన్న కేసును కొట్టివేసిన న్యాయస్థానం



**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కు భారీ ఊరట లభించింది. బండి సంజయ్ పై నమోదైన కేసును తాజాగా ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా 2022 లో బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ను ఉద్దేశించి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ను దండుపాళ్యం బ్యాచ్ తో పోల్చారని బీఆర్ఎస్ నేతలు మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో బండి సంజయ్ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు ఇవాళ కేసును కొట్టివేసింది. ఈ పరిణామం బండి సంజయ్ కు ఊరటగా మారింది. బీఆర్ఎస్ పై ఓ రేంజ్ లో ఫైర్: మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయ చరిత్రలో కీలక మలుపు అని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ నుంచి మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఆయన రాజీనామాతో మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ క్రమంలో మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా రాజకీయం సాగింది. ఈ ఎన్నికలో రాజగోపాల్ రెడ్డి ఓటమి పాలైనా ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య తుటాలు రాష్ట్ర రాజకీయాన్ని షేక్ చేశాయి. ఈ క్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు బీఆర్ఎస్ నేతలు సమాధి కట్టి నిరసన వ్యక్తం చేశారు. దీనిపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కేసీఆర్ యూజ్ లెస్ ఫెలో, బీఆర్ఎస్ దండుపాళ్యం ముఠా అంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలగండి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కొండపి ఎంజేపీ విద్యార్థిపై వేడి పాలు పడిన ఘటనపై తీవ్ర ఆగ్రహం
- గురుకులం కార్యదర్శితో ఫోన్లో మాట్లాడిన మంత్రి సవిత
- గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశం
- విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు గురుకుల కార్యదర్శి మాధవీలత వెల్లడి
- విద్యార్థి ఆరోగ్యంపై మంత్రి బాలవీరాంజనేయులతోనూ ఆరా



**అమరావతి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో అయిదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగడానికి కిచెన్ రూమ్ కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్ పై ఉన్న వేడి పాలుతో ఉన్న గిన్నె దొర్లి మధుమోహన్ పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్చార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుని తల్లిదండ్రులకు సమాచారమందించారు.

**మంత్రి సవిత ఆగ్రహం..** విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత...గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్ లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుని ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

**మంత్రి వీరాంజనేయులతోనూ మాట్లాడిన సవిత..** స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డొక్కా బాలవీరాంజనేయులతోనూ మంత్రి సవిత మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే మంత్రి బాలవీరాంజనేయులు ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూల్లో జరిగిన ఘటనపై మంత్రి సవితకు మంత్రి బాలవీరాంజనేయులు సమాచారమందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావును గెలిపించండి.




పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నికరంగా నిజాయితీగా పోరాడే పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు ను ఎమ్మెల్సీ గా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పిలుపు నిచ్చారు. గేయనంద్ నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కారణంగా 32వేల ఉపాధ్యాయ పోస్టులు 12,247 పాఠశాలలు తగ్గిపోయా యని తెలిపారు. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయ పోస్టుల ను తగ్గిస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. భవిష్యత్ విద్యా రంగంపై ప్రభుత్వ తీరు ఆందోళన కలిగిస్తోం దన్నారు. మరో వైపు ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు పిఎఫ్ ఇఎస్ఐ వంటి సౌకర్యాలు లేవని వారి హక్కులను పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు సామాజిక భద్రత అవసరమన్నారు. అందుకోసం పిడిఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. ప్రధానంగా పిడిఎఫ్ అభ్యర్థులు 18 ఏళ్ల కాలంలో 14 మంది మన రాష్ట్రం నుంచి ఎన్నిక కావడం దేశ చరిత్రలో నిలిచిపోయే విషయమన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ప్రజా సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సహకారంతో పోటీ చేస్తారని తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇండిపెండెంట్‌గా ఉంటారు తప్ప ఏ రాజకీయ పార్టీలకూ వత్తాసు పలకడం పార్టీలు మారిపోవడం జరగదని తెలిపారు. ఎవరైతే ప్రజలు గెలిపిస్తారో వారి ప్రతినిధిగా మాత్రమే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉంటారన్నారు. గత 12 ఏళ్లలో విద్యారంగంలో ఉపాధ్యాయ సమస్యలు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు పరిష్కారం అయ్యాయంటే శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితమేనని గుర్తు చేశారు. విలువలకు మంచికి మానవత్వానికి నిలువటద్దంగా నిలిచే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీడీఎఫ్ ఎమ్మెల్సీ గేయానంద్ బందరు సిఐటియు జిల్లా నాయకులు టి చంద్రపాల్ పెడన మండల సిఐటియు కార్యదర్శి పంచల నరసింహారావు టౌన్ సిఐటియు నాయకులు వాసా గంగాధరరావు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను ఆదుకోండి..

- ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాల ఉద్యోగాలను భర్తీ చేయండి.
- పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాలకే అమలు చేయండి.
- ముఖ్యమంత్రి కి, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి. వ్యవస్థాపకులు డాక్టర్ పోతులు నాగరాజు విజ్ఞప్తి.




అనంతపురం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : రాష్ట్రంలో రోజు రోజుకి నిరుద్యోగుల సంఖ్య పెరిగి పోతుంది. ప్రతి సంవత్సరము లక్షల సంఖ్యలో డిగ్రీలు చేత పట్టుకొని సమాజం లోకి నిరుద్యోగులుగా యువత అడుగు పెడుతున్నారు. వారికీ సరిపడా ఉద్యోగాలు కానీ, ఉపాధి అవకాశాలు కానీ ఇవ్వడంలో పాలక ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయనీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి వ్యవస్థాకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితి గత పది సంవత్సరాలనుండి రాష్ట్రములో జరుగుతుందనీ,ఇది ఇలాగే కొనసాగితే సమాజంలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్న మవుతుందన్నారు. సమాజంలో సామాజిక అసంతృప్తి పెరిగిపోతుందనీ,. అప్పుడు ప్రభుత్వం కూడా ఏమి చేయలేని పరిస్థితి లోకి వెళుతుందనీ ఆందోళన వ్యక్తం చేశారు.. అందుకే ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఖాళీ గా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యతను తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డి.ఎస్. సి.ని ప్రకటించి, గ్రూప్ 1,2,3,4,ఉద్యోగాలను, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లో ఖాళీ గా ఉన్న వాటిని, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా పోలీస్ ఉద్యోగాలు, యూనివర్సిటీ లలో ఖాళీ లను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డా పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు.అదే విదంగా ఇప్పటిదాకా పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉద్యోగాలు, ఉపాధి కల్పించి యువత ను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కనీస అవసరం తీర్చలేకపోతే ఎలా?

- ప్రశ్నించిన మారేమండ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర



విస్సన్నపేట,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : ప్రభుత్వం ఏదైనా పరిపాలన ఎవరిదైనా కనీస అవసరాలు పాఠశాలలందు తీర్చగలిగినప్పుడే విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందని మారేమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర మండల ప్రజా పరిషత్ సమావేశంలో అన్నారు. గతంలో చేసిన పనులలో పాఠశాలకు గేటుతోపాటు మరుగు దొడ్డికి కూడా ఏర్పాటు చేయని పరిస్థితిని ఇలా అయితే పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఎలా ఉండగలరని మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ ను ప్రశ్నించారు. నిధుల కొరత వలన మరుగుదొడ్డి ఏర్పాటు చేయలేకపోయినట్లు ఎం ఈ ఓ సమాధానం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ నిధులనుండైనా పరిస్థితిని సరిదిద్దాలని ఎంపీడీవో చిన్నరాట్నాలు సర్పంచ్ శ్రీరామచంద్ర కు చెప్పారు. చదువుకునేందుకు వచ్చే విద్యార్థులు సాక్స్ షూ బెల్ట్ డ్రస్సు లేకుండా పాఠశాలలకు వస్తున్నారని తాను ప్రతి ఇంటికి వెళ్లి క్రమశిక్షణతో పాఠశాలలకు వెళ్లి ఇష్టంగా చదువుకోవాలని చెప్పటం జరిగిందని మార్పు రాలేదని విద్యాశాఖ పరంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చిన్నతనం నుండి క్రమశిక్షణ నేర్పటం వలన కార్పొరేట్ విద్యకు దీటుగా భావితరాలకు బంగారు వారదులుగా వారు తీర్చిదిద్దబడతారని సర్పంచ్ చెప్పడం జరిగింది.గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వకుండా ఎస్ టి ఏరియాలో బోర్ వెయ్యటం జరిగిందని ప్రస్తుతం ఆ బోరు చెడిపోవడంతో గ్రామపంచాయతీ కప్పుచెప్పకపోయిన రిపేర్ కొరకు ఓపెన్ చేస్తే బోరు పూడిపోయి ఉన్నదని నిరుపయోగంగా ఉన్న సంబంధిత పై పంపు మరియు మోటార్ ఏమి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మిని సర్పంచ్ శ్రీరామచంద్ర ప్రశ్నించగా ఎంపీపీ పి యం వనజాక్షి రాజేష్ ఆదేశాలతో ప్రత్యక్షంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సమాధానం ఇవ్వడం జరిగింది.

# అన్నదానంలో మిన్న... అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్... వేయి రోజులు పూర్తి..



కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : శుభకార్యాలు ఇతర పండుగల సందర్భాలలో భోజనాలు పెట్టడం భారమైన కార్యక్రమం..అలాంటిది ఏకంగా వేయి రోజులు నిరంతరం అన్నదానం.. అదీ దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం శ్రమతోకూడుకున్న వ్యవహారం.. పేదలకు నిరంతరం అన్నదానం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 1000 రోజులు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఘన వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ చెరుకురి సాయిరాం వర్మ రాజు కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నామాల ఫణీంద్ర ఫౌండేషన్ అధికార ప్రతినిధి ముళ్ళ పాటి మహేష్ చౌదరి ప్రశాంత్ చౌదరి అడపా జగదీష్ నెల్లూరు జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు,కాకినాడ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు ఆధ్వర్యంలో ఏర్పరచిన భోజనాలు, చీరలు దుప్పట్లు, ఐదు కేజీలు రైస్ బస్తాలు పేదలకు పంపిణీ చేశారు.మండపాక సుబ్బు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లోకేష్, టిడి. జనార్ధన్,వనమాడి కొండబాబు, దాట్ల బుచ్చిబాబు, గుణ్ణం చంద్రమౌళి,ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ మనకు ఏమిచ్చింది అనేదానికన్నా పార్టీకి మనం ఏమి చేసాం అనే నినాదంతో కార్యకర్తలు అందరం కలిసి వెయ్యి రోజులు భోజనాలు పెట్టడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి అండగా ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,వ్యాపారవేత్తలు,కుటుంబ సభ్యులకు ముఖ్యంగా ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదల అన్నార్తి తీర్చే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగాని శేషగిరి వర్మ,మండపాక వీర వెంకట సత్యనారాయణ,కాకినాడ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ,మహిళా నాయకురాలు అన్నపూర్ణ,ఫిరోజ్, మల్లాడి కనకరాజు ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం వేగవంతం చేయాలని వినతి

- ప్రభుత్వ పెద్దలతో జలశక్తి మంత్రిని కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : గోదావరి వరదల సీజన్ పూర్తయిన వెంటనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలు కేంద్ర జల శక్తి మంత్రి సీ ఆర్ పాటిల్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జల శక్తి మంత్రిని కలిశారు. పోలవరం తో పాటు రాష్ట్రంలో పెండింగులో ఉన్న అనేక ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చర్చించారు.గోదావరి వరదల అనంతరం జాప్యం లేకుండా పోలవరం ప్రాజెక్టు పనులను పునః ప్రారంభించేలా నిధులు విడుదల చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పోలవరం ప్రాజెక్టుతో ఎలా ముడిపడి ఉందో తెలిపారు.వేసవి కాలం నేపధ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. నీటి సరఫరా ప్రాజెక్టుల పురోగతిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అపారమైన జల వనరులు ఆంధ్ర రాష్ట్రానికి ఉన్నందున, వాటిని సద్వినియోగించుకునే మార్గాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరారు.

# మిడ్ డే మీల్స్ రిజిస్టర్లు సరిగా లేవు

- మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



విస్సన్నపేట,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో కొన్ని పాఠశాలల నందు మిడ్ డే మీల్స్ రిజిస్టర్లు సరిగా నమోదు చేయడం లేదని అధికారి సంతకాలు కూడా ఉండటం లేదని మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ సుధాకర్ ను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ప్రశ్నించారు. క్రమం తప్పకుండా తాను ఇన్స్పెక్షన్ కి వెళ్తున్నానని ఎంఈఓ అనటంతో రిజిస్టర్ నందు సంతకాలు ఉండాలని ఈసారి తనిఖీలు ఏ పొరపాటు దొరికిన పై అధికారులకు ఆమె తెలియజేస్తామన్నారు.

# రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు

- అధికారులు పట్టించుకోవడం లేదు





నూజివీడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : నూజివీడు నుండి బోర్వంచ గ్రామానికి వెళ్లే ప్రధాని రహదారి ప్రక్కన భారీ గొయ్యి ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఆరు నెలలుగా ఈ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రావిచర్ల, బోర్వంచ గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతిరోజు ఈ రహదారి మీదుగా ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులు, ఆటోలు వెళుతుండడంతో పాటు వందలాది ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేస్తుంటారు. ఏరా దారి పక్కన పడిన భారీ గొయ్యను పూడ్చకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నట్లు వాహదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రహదారి పక్కన ఉన్న భారీ గొయ్యను పూడ్చాలని వారు కోరుతున్నారు.

# ఆలపాటి గెలుపు కోరుతూ అరకోటి ప్రచారం



నూజివీడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : నూజివీడు మండలం బోర్వంచ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకులు అరకోటి సంగీతరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి పార్టీ నాయకులు అంజిబాబు, సయ్యద్ ఇబ్రహీం, రాంకూరి పవన్ కళ్యాణ్, రాంకూరి చందుబాబు తదితరులతో కలసి ఇంటింటికి తిరిగి పట్టభద్రులను కలిసి తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంగీతరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల సమస్యలను శాసనమండలిలో వినిపించడానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకుంటామని తెలిపారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి 25వ వార్షికోత్సవ పూజలకు పోటెత్తిన భక్తులు





విస్సన్నపేట,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో ద్వారకా నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 25వ వార్షికోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలకు వేలాదిమంది భక్తులు పోటెత్తారు. స్వస్తి శ్రీ చంద్ర మానేనా క్రోధి నామ సంవత్సర మాఘ బహుళ అష్టమి గురువారం సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రాతః కాలం సమయంలో ఐదు గంటల 30 నిమిషాలకు నిత్య పూజ, ఏడు గంటలకు గణపతి పుణ్యాహచనం, మండపారాధన, 9 గంటల 30 నిమిషాలకు అష్టోత్తర కలశాభిషేకం, 10 గంటల 30 నిమిషాలకు అమ్మవారి పంచసూక్త అభిషేకం, 11:30 నిమిషాలకు సుహాసినులచే నీరాజన మంత్రపుష్పం కార్యక్రమం తదితర కార్యక్రమాలతో పాటు వేలాది మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం సత్య శ్రీ హనుమంతరావు దంపతులు, కుక్కడపు ప్రసాదరావు దంపతులు, మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య వార్డు మెంబర్ సానం సత్యవతి నాగేంద్రరావు దంపతులు, కుక్కడపు శ్రీరాం బాబు, రాజా బాబు ముత్తం శెట్టి వంశీ, రామవరపు దుర్గ, మెకానిక్ ప్రసాద్ తదితరులు శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో తమ సేవలు అందించారు.

# వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గిరిజ కుమారికి రమణారావు సత్కారం



అమలాపురం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన సన్నవిల్లి-సంగవరం ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారిని అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సత్కరించారు. సన్నవిల్లి లోని గిరిజ కుమారి నివాసంలో గిరిజ కుమారి ని రమణారావు దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.పదవి ద్వారా వైసీపీ బలోపేతానికి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేసి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.గిరిజ కుమారిని సత్కరించిన వారిలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి పినిపే జయరాజ్ వైఎస్సార్ సీపీ నాయకులు నేలపూడి సుగంధ కుమార్,గంటా లక్ష్మీ ప్రసాద్ పందిరి సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

# విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోండి

- ఐ అండ్ పిఆర్ మంత్రికి ఏపిఎంఎఫ్ ఫిర్యాదు



విజయవాడ, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : విశాఖపట్నంలో జరుగుతున్న అవినీతి, భూ అక్రమాలపై వార్తలు రాసిన 'లీడర్' పత్రిక యాజమాన్యానికి ఆర్డీఓ శ్రీలేఖ వారెంట్ నోటీసు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధికి ఫిర్యాదు చేశారు. విజయవాడలోని మంత్రి పార్ధసారధి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏపిఎంఎఫ్ బృందం మంత్రిని కలిశారు. ఆర్డీఓ శ్రీలేఖ చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నాయని ఢిల్లీబాబు రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెచ్చేలా శ్రీలేఖ తన పరిధిలో లేని అధికారాలతో జర్నలిస్టులను బెదిరించడం అప్రజాస్వామికమని ఢిల్లీబాబు రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన మంత్రి పార్ధసారధి ఆర్డీఓ పై ప్రభుత్వపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. ఏపిఎంఎఫ్ ఫిర్యాదు మేరకు విశాఖపట్నం ఆర్డీఓపై చర్యలు తీసుకోవలసిందిగా రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాకు లేఖ రాస్తానని మంత్రి పార్ధసారధి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబురెడ్డి వెంట ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, గోదావరి దినపత్రిక ఎడిటర్ బోళ్ళ సతీష్ బాబు ఉన్నారు.

# పవర్ లిఫ్టింగ్ లో ఎల్ బి అర్ సి ఇ విద్యార్థుల ప్రతిభ



మైలవరం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు గురువారం తెలిపారు. ఫిబ్రవరి 17 వ తేదీన సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, చీరాలలో జరిగిన జె.యన్.టి.యు.కె పవర్ లిఫ్టింగ్ (మెన్ అండ్ విమెన్) మరియు బెస్ట్ ఫీజిక్ పోటీలలో మూడు రజతాలు ,రెండు కాంస్య పతకాల ను సాధించి విజయ కేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ అప్పారావు తెలియజేశారు.మెన్ విభాగంలో ఎల్. గోపాలకృష్ణ 59 కిలోల కేటగిరిలో కాంస్య పతకం, కె.కె. సిద్ధార్థ 66 కిలోల కేటగిరిలో రజత పతకం సాధించినట్లు వెల్లడించారు. ఎ.సాయి నిఖిల్ 120 కిలోల కేటగిరిలో రజత పతకం, డి.రామ్ కుమార్ 120 కిలోల కేటగిరిలో రజత పతకం సాధించారని తెలిపారు. డి.రామ్ కుమార్ బెస్ట్ ఫిజిక్ బాడీ బిల్డింగ్ లో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులను ట్రైనింగ్ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.రాజ్ కుమార్ , జిమ్ కోచ్ బి.నటరాజ్ లను కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలుగా ఉన్న 25,000 కోట్ల చెల్లింపులపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

- రాజధాని ప్రాంతం మరియు 26 జిల్లాల జిల్లా కేంద్రాల్లో ఒక్కోచోట 500 కోట్ల రూపాయలతో వెంచర్లు వేసి డెవలప్ చేయాలి.
- సబ్సిడీతో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి .
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.

విజయవాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : గత ఏడు సంవత్సరాల కాలం నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 25,000 కోట్ల రూపాయల బకాయిలు పడిందనీ ఈ బకాయిల చెల్లింపు పై ప్రభుత్వం వెంటనే విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని దీనిలో భాగంగా ఉద్యోగులకు రాజధాని అమరావతి మరియు 26 జిల్లా కేంద్రాల లో ఒక్కొక్క చోట 500 కోట్ల రూపాయలతో ప్రభుత్వం వెంచర్లు వేసి డెవలప్ చేసి సుముఖంగా ఉన్న ప్రతి ఉద్యోగికి ఈ బకాయిల ను ఇళ్ల స్థలాల రూపంలో సబ్సిడీతో ఇవ్వాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కారణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కాంట్రాక్టర్లు మరియు ఇతర లకు ఉన్న బకాయిలను ప్రభుత్వం ఏదో విధంగా చెల్లింపుకు చర్యలు తీసుకుంటుంది అనీ వారికి ఇవ్వాల్సిన బకాయిలు చేయించకపోతే ఆ పనిని ఆపేసే వేసులుబాటు ఉందని, కానీ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇన్ని వేల కోట్ల రూపాయలు బకాయిలు పడినా విధి నిర్వహణలో ఎలాంటి ఆటంకం లేకుండా చేస్తున్నారన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి దాదాపు మూడు నుండి ఐదు లక్షల రూపాయలు పైగా ప్రభుత్వం బకాయిగా ఉందని సిపిఎస్ ఉద్యోగులకు అయితే డి. ఎ. బకాయిల నగదు రూపంలో చెల్లించాల్సిన 90% నగదు తో కలుపుకుంటే దీని విలువ మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి చెల్లింపు పై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగి అనుమతి ఉంటే ప్రభుత్వం చెల్లించాల్సిన నగదుకు బదులు మార్కెట్ విలువలో 30% సబ్సిడీతో ఇళ్ల స్థలాలను కేటాయించడం ద్వారా ఉద్యోగులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఇళ్ల స్థలాలు కేటాయించడం ద్వారా కొంతమంది ఉద్యోగుల సొంత ఇంటి కల నెరవేరుతుందని అదేవిధంగా ఇల్లు నిర్మాణం జరిగితే దాదాపు కొన్ని వేలమంది గృహ నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుని అవసరమైతే రాబోవు అసెంబ్లీ సమావేశంలో చట్టబద్ధతతో కూడిన విధాన నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గవర్నర్ తో అచార్య యార్లగడ్డ భేటీ

- ప్రతిభకు పట్టం కట్టిన ఉప కులపతుల నియాకమన్న వైఎల్పి
- రాష్ట్రంలో హిందీ ప్రచారం, సాహిత్య సృజనలను గురించి వివరణ
- గవర్నర్ కు అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ, డోనాల్డ్ ట్రంప్ పుస్తకాలు బహుకరణ



విజయవాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ సయ్యద్ అబ్దుల్ నజీర్ ను రాజ్య సభ పూర్వ సభ్యులు, విశ్వ హిందీపరిషత్తు జాతీయ అధ్యక్షులు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన భేటీ సందర్భంగా యార్లగడ్డ తాజాగా రచించిన అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ హిందీ, డోనాల్డ్ ట్రంప్ అంగ్ల పుస్తకాలను గవర్నర్ కు బహుకరించారు. అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ పుస్తకాన్ని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అవిష్కరించిన విషయం విదితమే. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకంలో రాష్ట్ర పభుత్వం అనుసరించిన విధానం అభినందనీయమని, కులపతి హోదాలో గవర్నర్ అమలు చేసిన తీరు అందరి ప్రశంసలు అందుకుందని గవర్నర్ నజీర్ కు వివరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిభకు పట్టం కడుతూ ఉప కులపతుల నియామకం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయాను ప్రక్షాళన చేసే దిశగా ప్రతిభకు పట్టం కట్టారని ప్రశంసించారు. వివిధ విశ్వవిద్యాలయాలు, ప్రత్యేకించి ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నెలకొన్న క్రమ శిక్షణా రాహిత్యంపై దృష్టి సారించాలని యార్లగడ్డ గవర్నర్ కు విన్నవించారు. రాష్ట్రంలో హిందీ ప్రచారం, సాహిత్య సృజనల వికాసాన్ని వివరిస్తూ అలూరు భైరాగి, అచార్య ఆదేశ్వరరావుల కవితలను వైఎల్పి వినిపించారు. ఆంధ్రప్రదేశ్ కు సర్ అర్థర్ కాటన్ అందించిన సేవలు సైతం వీరి మధ్య చర్చకు వచ్చాయి.

# కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుకు ఎమ్మెల్యే ఆనందరావు పరామర్శ



అమలాపురం,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) : కిమ్స్ చైర్మన్,మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాతృమూర్తి కలిదిండి లక్ష్మీ కాంతం మృతి పట్ల అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు సంతాపం వ్యక్తం చేశారు. అమలాపురం కిమ్స్ కళాశాలకు వెళ్లి ఆమె మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు రంకిరెడ్డి కాశి కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించారు.కాశి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నియోజకవర్గం నుండి ఆలపాటికి అత్యధిక మెజార్టీ ఇద్దాం

**ప్రతి ఓటు కీలకంగా భావించి,తొలి ప్రాధాన్యం ఓటు వేయాలి**
**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 20(వార్తా ప్రభ ప్రతినిధి):**-ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పట్టభద్రులను అభ్యర్థించారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో కలిసి ఆయన ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కళాశాల తదితర విద్యాసంస్థల లోని ఉపాధ్యాయులను అధ్యాపకులను కలిసి వారి ఓట్లను అభ్యర్థించారు ఇబ్రహీంపట్నంలోని పలువురు పట్టభద్రులను కలిసి ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు అపార అనుభవం రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఆలపాటి లాంటి వ్యక్తులు పెద్దల సభలో ఉండటం అనివార్యమన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉండి వారికి మేలు చేసే ఆలోచన కలిగిన వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు అలాంటి వ్యక్తికి తమ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ పరిశీలకులు దారు నాయక్ చిన్నుబోయిన చిట్టిబాబు చుట్టుకుదురు శ్రీనివాసరావు మహిళా సైదులు తదితర కూతమి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బొమ్మి సీతారామ స్వామి కన్నుమూత



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 20(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖులు, హెూమియో వైద్యులు బొమ్మి సీతారామస్వామి ( 71 ) గురువారం ఉదయం హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హనుమాన్ జంక్షన్ లో 1977 లోనే హెూమియో క్లినిక్ ఏర్పాటు చేసి ఆనాడే వైద్య సేవలు అందించిన డాక్టర్ బొమ్మి సీతారామస్వామి పలు చోట్ల ఉచిత హెూమియో క్యాంప్ లు నిర్వహించే వారు. సత్య సాయి భక్తుడు గా హనుమాన్ జంక్షన్ ఇందిరా నగర్ లోని సత్యసాయి మందిరం ఏర్పాటు చేసేందుకు ముఖ్య భూమిక వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ లో ఈ ప్రాంతంలో తన వినూత్న సేవలు అందించి కార్యక్రమాలు నిర్వహించేవారు . డాక్టర్ సీతారామ స్వామి బార్య జగదీశ్వరి కానుమోలు శ్రీ చింతా సీతయ్య జూనియర్ కాలేజ్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేశారు. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. డాక్టర్ సీతారామ స్వామి భౌతిక కాయాన్ని హైదరాబాద్ నుండి గురువారం రాత్రి హనుమాన్ జంక్షన్ తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల ఫిబ్రవరి 20(వార్తాప్రభ):**తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్ ,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా పట్టివేత!!

● సుమారు 97 కిలోల గంజాయి స్వాధీనం ● రెండు కార్లు సీజ్, ఆరుగురు నిందితులపై కేసు ● గంజాయి స్మగ్లింగ్ చేస్తే పి.డి. యాక్ట్ ● రామగుండం సీపీ శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేద్దామనుకున్న అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా గుప్పమనేసరికి పోలీసులకు పట్టుపడ్డారు. వివరాల్లోనికి వెళితే..... చతిస్గడ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన నిందితులు ఉదయ్ వీర్, రాజ్ లోతీ సంజు, కేశవ్ ఖర, సోమంత్ ఖోరా, సూరజ్ , అర్జున్ బోరి సుమారు 97 కిలోల గంజాయి రెండు కార్లలో తరలిస్తుండగా 8వ కాలనీ 2 టౌన్ పోలీసులకు తనిఖీల్లో చిక్కారు. ఈ వివరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 48 లక్షల 38 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. నలుగురిని అరెస్టు చేశామని ఇద్దరు పరారీలో ఉన్నారు అని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రెండు కార్లు, 6 సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి రహిత పోలీస్ కమిషనరేట్ గా తీర్చిదిద్దడానికి అనేక అవగాహన కార్యక్రమాలను నిత్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి స్మగ్లింగ్ చేస్తే పి.డి. యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్నటువంటి స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, 2టౌన్ పోలీస్ సిబ్బందిని సిపి అభినందించారు.

# వినూత్న ఆలోచనలకు ప్రతిరూపం "జిజ్ఞాస"!!

● రాష్ట్రస్థాయికి ఎంపికైన గోదావరిఖని డిగ్రీ కాలేజ్ ప్రాజెక్టులు ● పరిశోధనతోనే అద్భుతమైన విజయాలు ● ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**వినూత్న ఆలోచనలకు ప్రతిరూపం "జిజ్ఞాస" కార్యక్రమమం అని అన్నారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా. ఈ మేరకు గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ పలు వివరాలను వెల్లడించారు. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు కళాశాల ఇంగ్లీష్, బోటని విభాగంలోని ప్రాజెక్టులు ఎంపిక అయినట్లు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంపిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. పరిశోధనతోనే అద్భుతమైన విజయాలు సాధ్యమని, ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం తమ కళాశాలలో నిరంతర ప్రక్రియ అని రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపిక కావడానికి విశిష్ట కృషి చేసిన ఇంగ్లీష్, బోటని విభాగం లెక్చరర్లను, ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులు లీలారాణి, నిక్షిత, సాయి చరణ్, శాంతి ప్రియ, భువనేశ్వర్ (ఇంగ్లీష్ విభాగం), (బోటనీ విభాగం) రజిత, శ్రావణి, అక్షయ్, నదియా, అంజుమ్ లను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ అభినందన కార్యక్రమంలో లెక్చరర్లు డాక్టర్ సుబ్బారావు, సురేష్, సవిత, సాంబశివరావు, శారద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో వచ్చే ప్రతి ఎన్నికలో విజయం "బి.ఆర్.ఎస్." దే

**కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని వెంకన్న స్వామి ని మొక్కుకున్న బి.ఆర్.ఎస్.నేత రవీందర్ యాదవ్.**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):**తెలంగాణలో కెసిఆర్ మళ్లీ సీఎం కావాలి అని బీ ఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు.గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు.కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టింది అన్నారు.హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు.కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు. దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు.రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్ లపై పడ్డారు అని ఆరోపించారు.ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు.ప్రతి రంగాన్ని కుదెలు చేశారు అని విమర్శలు గుపించారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు.తెలంగాణలో బీ ఆర్ ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్

## అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ శతాబ్ది మున్నా అరెస్టు



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):**అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ శతాబ్ది మున్నాను పోలీసులు అరెస్ట్ చేశారు.ఆమె వద్ద 60 గ్రా ఎండీఎంఏ డ్రగ్స్,మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు.. బెంగళూర్ కు చెందిన శతాబ్ది మన్నా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. అక్కడ చదువుతున్నప్పుడే సహా విద్యార్థి ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగోతో పరిచయం ఏర్పడింది.దీంతో పాటు ఆమెకు ఆర్థిక ఇబ్బందులు రావడంతో డ్రగ్స్ సరఫరా వైపు మళ్ళింది. కాగా ఆమె గత కొంతకాలంగా బెంగుళూరు నుండి నగరానికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.బుధవారం టీజీ న్యాబ్,సైబరాబాద్ మియాపూర్ పోలీసులు పక్కా సమాచారంతో బెంగళూర్ నుండి నగరానికి డ్రగ్స్ సప్లై చేసేందుకు వచ్చిన మహిళ శతాబ్ది మున్నా (24) ను అరెస్ట్ చేశారు.నిందితురాలు వద్ద రూ .6 లక్షల విలువ చేసే 60 గ్రా ఎండీఎంఏ డ్రగ్స్,మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నాడు.

## మండల పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ)**పాలకుర్తి నియోజకవర్గ దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నల్ల శ్రీరామ్, అనారోగ్యంతో, హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, గురువారం నిమ్స్ హాస్పిటల్ కి చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి కష్టం వచ్చినా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆమె తెలిపారు.

# కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన అంగన్వాడీ చిన్నారులు

● చిన్నారులను మైలవరం ప్రభుత్వ అస్పత్రికి తరలింపు ● ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 9 మంది చిన్నారులు ● ఆందోళనలో చిన్నారుల తల్లిదండ్రులు







**ఏ.కొండూరు: ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంగన్వాడీ కేంద్రంలో కలుషిత ఆహారం తిని 12 మంది చిన్నారులు గురువారం తీవ్ర అస్వస్థత కు గురయ్యారు.అస్వస్థకు గురైన 10 మంది చిన్నారుల ను హుటాహుటిన మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఆస్పత్రిలో చిన్నారుల కు వైద్యులు వైద్య చికిత్స అందించారు.ప్రస్తుతం వీరికి ఎలాంటి అపాయం లేదని వైద్యులు వెల్లడించారు.తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని,ఎ.కొండూరు సెక్టార్ లోగల పెద్దతండా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు గుడ్డు,పప్పు తో కూడిన ఆహారం తిని కొద్దిసేపటికే అస్వస్థకు గురయ్యారు.చిన్నారుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ప్రతిరోజు మాదిరిగానే తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపగా అక్కడ అంగన్వాడీ ఆయా వడ్డించిన ఆహారం తిన్న కొద్దిసేపటికే తమ పిల్లలు ఒక్కొక్కరికి వాంతులు విరోచనాలు అవ్వటంతో పాటు కడుపునొప్పితో బాధపడుతుండటంతో చీమలపాడు గ్రామంలో ఉన్న ఆర్ఎంపి వైద్యుని చూపించగా అతని సలహా మేరకు అస్వస్థతకు గురైన తమ చిన్నారులను ఆటోల్లో మైలవరం, విజయవాడ ఆస్పత్రులకు తరలించినట్లు తెలిపారు.అప్పటివరకు ఎంతో ఉత్సాహంగా ఆడుకుంటున్న తమ పిల్లలు భూక్యా మోక్షిత(4),గుగ్గులోతు సాయి దినేష్ (5) జరబల యుహాన్ (4),భూక్యా సతీష్ కుమార్(4), అజ్మీర లాస్యశ్రీ (3),గుగ్గులోతు మాధుర్య (5),జరబల షాన్వి (4),జరబల జస్వంత్ దత్త (4),అజ్మీర తేజేష్ (4) అజ్మీర చరిత శ్రీ (4) అజ్మీర రిషిత్ (3), అజ్మీర ఉదయశ్రీ (4) ఆహారం తిన్న కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురవ్వ టంతో తమకు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని రోదిస్తూ తెలిపారు.అయితే అంగన్వాడీ కార్యకర్త ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి వెళ్లారని తెలిపారు.ఈ పరిస్థితులలో 108 వాహనానికి ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ సకాలంలో రాకపోవడంతో ఆటోల్లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోయారు.ఒకపక్క బర్డ్ ఫ్లూ వైరస్ తో ప్రజలు భయాందోళన చెందుతుండగా తిరువూరు ఐసిడిఎస్ పరిధిలోని ఎ.కొండూరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కోడిగుడ్లు ఎందుకు పెడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.అస్వస్థత గురైన తమ పిల్లలు పూర్తిగా ఆరోగ్యవంతులుగా అయ్యేవరకు ప్రభుత్వమే చొరవ తీసుకొని కాపాడాలని చిన్నారుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా 12 మంది చిన్నారులు ఒకే ప్రాంతానికి చెందిన గిరిజన పిల్లలు కావడంతో గిరిజన తండాలో విషాద ఛాయలు అలుముకుని తల్లిదండ్రుల రోదనలు చూపురులను కంటతడి పెట్టిస్తున్నాయి. అయితే ఈ అంగన్వాడీ కేంద్రంలో 20 మంది వరకు చిన్నారులు రావాల్సి ఉండగా గురువారం 18 మంది హాజరు కాగా ఇప్పటికీ 12 మంది చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మిగిలిన ఆరుగురు చిన్నారుల తల్లిదండ్రులు అస్వస్థతకు ఎక్కడ గురవుతారోనని ఆందోళన చెందుతున్నారు.స్థానిక ఇన్చార్జ్ తహసీల్దార్ యు.రాజ్ కుమార్, దివ్య ప్రసాద్, వీఆర్వో, లక్ష్మయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ టి.శివ కుమారి సందర్శించి వివరాలు సేకరించారు.

**సిడిపిఓ వివరణ.** : ఈ విషయమై సిడిపిఓ ను వివరణ కోరగా తిరువూరు ఐసిడిఎస్ పరిధిలోని, తిరువూరు, విసన్నపేట,ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో 265 అంగన్వాడీ సెంటర్లు ఉండగా గంపలగూడెం మండలంలోని 35 సెంటర్లలో మాత్రమే కోడిగుడ్లను పిల్లలకు పెట్టొద్దని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని మిగిలిన అన్ని సెంటర్లలో పిల్లలకు కోడిగుడ్లను పెడుతున్నట్లు చెప్పారు.అయితే గురువారం జరిగిన ఈ సంఘటన మిగిలిన ఏ సెంటర్లలో జరగలేదని, అందువల్ల డాక్టర్లు ఇచ్చేరిపోర్టు ద్వారా అసలు విషయం తెలుస్తుందన్నారు.

## ఫుడ్ పాయిజన్ వల్లే పిల్లలు అస్వస్థకు గురయ్యారు: డాక్టర్ జయ ప్రకాష్



ఆస్పత్రికి వచ్చిన చిన్నారులకు వైద్యం అందిస్తున్నామని, కేవలం ఫుడ్ పాయిజన్ వల్లే పిల్లలు అస్వస్థకు గురయ్యారని డా.జయప్రకాష్ తెలిపారు.9 మంది పిల్లలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, జిల్లా కలెక్టర్ కూడా ఫోన్ చేసి పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అడగటం జరిగిందన్నారు.ప్రస్తుతం పిల్లలకు ఎలాంటి అపాయం లేదన్నారు.ఏ.కొండూరు వైద్యాధికారి డాక్టర్ దివ్య కూడా ఇక్కడికి వచ్చి పిల్లలకు వైద్యం అందిస్తున్నారని వెల్లడించారు.





**తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పరామర్శ:** ఇదిలా ఉంటే ఫుట్ పాయిజన్ తో అస్వస్థకు గురై మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నా రుల తల్లిద ండ్రులను తిరువూ రు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు కలిసి పరామర్శించారు

# ఎడిటోరియల్

## ఏపీలో రాజకీయ తులాబారం... జగన్ ఉండాల్సిందేనా ?

ఏపీ పాలిటిక్స్ బహు చిత్రంగా ఉంటాయి. దేశంలో ఎక్కడా లేని కొత్త ట్రెండ్స్ ట్రెడిషన్స్ ఏపీలోనే క్రియేట్ అయి రాచపుండు మాదిరిగా తయారయ్యాయి. ఇక్కడ పార్టీల మధ్య ఉన్నది నిఖార్సు అయిన రాజకీయ శత్రుత్వం అన్నది బయట లోకం అనుకుంటుంది. అనుకోవడమేంటి సీన్ అలాగే ఉంటుంది. అధికార ప్రతిపక్షాలు ప్రత్యర్ధులుగా ఉండవు. శత్రు భావనతోనే ఉంటారు. ఒకరిని ఒకరు కలుసుకోరు. పలకరించుకోరు. రాజ్ భవన్ లో జరిగే ఎట్ హెూం పార్టీలలో కూడా ఎదురు బొదురుగా తారసపడరు. ఆగస్టు పదిహేను గణతంత్ర వేడులల్లో కలసి పాల్గొనరు. ఇక ప్రజా సమస్యల మీద ఒకే మాట అన్నది లేనే లేదు. అంతలా పార్టీల మధ్య పేరుకుపోయిన రాజకీయ శత్రుత్వం మూలంగా ఏపీకి నష్టమే జరుగుతోంది. లేకపోతే విభజన హామీలలో ఏపీ పదేళ్ళు దాటినా అమలు కాకపోయినా కూడా కేంద్ర ప్రభుత్వం హ్యాపీగానే ఉంటోంది. ఏపీలోని రాజకీయాలు మరచి అంతా ఒక్కటిగా కేంద్రాన్ని నిలదీయలేని పరిస్థితి ఉంది. ఈ రకమైన పరిస్థితులను వినియోగించుకుంటూ కేంద్రంలో బీజేపీ తన పాలను హాయిగా సాగిస్తోంది. ఎవరు ఏపీ నుంచి గెలిచినా పాతిక మంది ఎంపీలూ బీజేపీ ఖాతాలోనే అన్న రాజకీయ విశ్లేషకుల మాటలే నిజం అన్నట్లుగానే పరిస్థితి ఉంటోంది. %కూశ్రీంశీ =ము౹% – కిరణ్ రాయల్ కేసు మరో మలుపు.. ఆ సెక్షన్లు వేయలేదంటూ లక్ష్మిరెడ్డి ఆరోపణలు మరో వైపు నుంచి చూస్తే కనుక 2014 నుంచి 2018 దాకా బీజేపీ టీడీపీతో పొత్తులో ఉంటూనే జగన్ తోనూ పరోక్ష స్నేహం నెరిపింది అన్నది ఉంది. ఆ తరువాత 2019 నుంచి 2024 వరకూ వైసీపీ బీజేపీల మధ్య తెర వెనక బంధం ఉంది. అపుడు టీడీపీని సైడ్ చేసినట్లుగా ఉంచినా చివరికి మళ్లీ ఆ పార్టీతోనే బీజేపీ దోస్తీ కట్టి 2024 ఎన్నికల్లో గెలిచింది. ఇక ఇపుడు కూటమి బయట జగన్ ఉన్నారు. అయినా కానీ ఏపీలో ఇండియా కూటమి బలపడడం లేదు కాలో మోపడం లేదు. ఏపీలో కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలసి వైసీపీ ఎన్డీయే కూటమికి ఆల్టరేషన్ గా ఇండియా కూటమిని కట్టవచ్చు. కానీ ఆ పని చేయడం లేదు. అంటే వైసీపీ న్యూట్రల్ గా ఉన్నా బీజేపీతో మళ్ళీ తెర వెనక అయినా చేయి కలవకపోతుందా అన్నది చూస్తూ ఉండాలని అంటున్నారు. ఇక బీజేపీ సైతం జగన్ విషయంలో మరీ దూకుడుగా ఉండటం లేదు అని అంటున్నారు. వైసీపీ రాజ్యసభ ఎంపీలను బీజేపీ తీసుకున్నా వైసీపీకి పోయేది ఏమీ లేదు కానీ అధినాయకుడు జగన్ విషయంలో ఆయన కేసుల విషయంలో దూకుడు చేస్తేనే అది కూటమికి లాభం, వైసీపీకి భారీ నష్టం. మరి ఆ పని బీజేపీ పెద్దలు చేసి పెడతారా అన్నదే చర్చగా ఉంది. కూటమి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడచిపోతున్నాయి. జగన్ మళ్ళీ జనంలోకి వస్తున్నారు. ఆయన మీద కేసులు చాలానే ఉన్నాయి. వాటికి ముందు బెయిల్ మీద ఆయన ఉన్నారు. ఏదైనా టెక్నికల్ ఇష్యూతో ఆయనను ఇబ్బంది పెట్టవచ్చు. అలా చేయాలన్నది కూటమిలోని పార్టీల కోరిక ముఖ్యంగా టీడీపీ మద్దతుదారులు అభిమానులు అదే కోరుకుంటున్నారు. కానీ బీజేపీ ఆ పని చేస్తుందా అన్నదే చర్చ. ఇక్కడ కూటమికి యాంటీగా జగన్ ఉండడం అంటే బీజేపీకి కూడా ఆయన ప్రత్యర్ధే. కానీ విషయం అది కాదు ఏపీలోని రాజకీయ తులాబారంలో జగన్ ని ఇబ్బంది పెడితే బీజేపీకి వచ్చే లాభం కంటే టీడీపీకి జరిగే మేలు అధికంగా ఉంటుంది. అపుడు ఏపీలో రాజకీయమే ఏకపక్షం అవుతుంది. ఆ విధంగా చేయడం వల్ల టీడీపీ ఫుల్ ఫ్రీడం తో ఏమైనా నిర్ణయాలు తీసుకుంటే అపుడు తమకు ఇబ్బంది కదా అన్న ఆలోచనలు ఏమైనా బీజేపీ పెద్దలలో ఉన్నాయా అన్న పుకార్లు కూడా షికారు చేస్తున్నాయి. అందుకే ఇద్దరు బద్ధ శత్రువులు ఒకరికి ఒకరుగా ఎదురు నిలిపి తనదైన రాజకీయం ఏపీలో బీజేపీ చేస్తూ తన రాజకీయ పంట పండించుకుంటోందని అంటున్నారు. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. ఏపీలో వైసీపీని ఇబ్బంది పెడితే వైసీపీ రాజకీయం బలహీనంగా అయితే అది బీజేపీకి లాభం కానే కాదు, వైసీపీ ఓటు బ్యాంక్ అంతా తిరిగి కాంగ్రెస్ కి మళ్ళుతుంది. అపుడి కాంగ్రెస్ బలోపేతం అవుతుంది. ఆ విధంగా కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో బలోపేతం అయినా జాతీయ స్థాయిలో తమకు తలపోటుగా మారుతుంది. అందువల్ల కాంగ్రెస్ వీక్ గా ఏపీలో ఉండాలీ అంటే వైసీపీ అక్కడ ఉండి తీరాలీ అని అంటున్నారు. ఈ రకమైన రాజకీయ సమీకరణల వల్లనే వైసీపీకి ఏ విధంగానూ ఇబ్బంది లేకుండా పోతోందా అన్న చర్చ అయితే ఉంది మరి.

## గుంతకల్లు లో వామపక్ష పార్టీల నిరసన

**గుంతకల్లు ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర బడ్జెట్కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గుంతకల్లులోని అజంతా సర్కిల్లో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. వామపక్ష పార్టీల నాయకులు శ్రీనివాసులు, మారుతి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను వ్యతిరేకిస్తూ ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన రాయలసీమకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు.

## ఎవరినీ మరువరాదు!



ఆపదలో ఆదుకొనిన
అక్కరలో సాయపడిన
అమ్మలా ఆదరించిన
ఎవరినీ మరువరాదు!
ఫలాలిచ్చు తరువులను
గొంతు తడుపు చెరువులను
సొగసులీను పూవులను
దేనినీ మరువరాదు!
బుద్ధి చెప్పు గురువులను
మంచి చేయు మిత్రులను
ఇంటిలోని పెద్దలను
ఎవరినీ మరువరాదు!
మన ఘన జన్మ దాతలను
ఇంటి దివ్వెలు వనితలను
రేపటి భారత పౌరులను
ఎవరినీ మరువరాదు!

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# డీసిల్టింగ్ ప్రక్రియ నిరంతరం జరుగుతుండాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షాలు పడినప్పుడు రోడ్డు మీద నీరు నిలువ ఉండకుండా ఉండేందుకు నగరంలో నిరంతరం డీసిల్టింగ్ ప్రక్రియ జరుగుతూ ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం రోడ్డు, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, కోనేరు శ్రీధర్ వీధి, గురునానక్ కాలని, ఆంధ్రా లయోలా కాలేజ్ రోడ్డు, పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు కచ్చితంగా జరుగుతూ ఉండాలని, వర్షాలు పడినప్పుడు నగరంలో రోడ్ల పైన ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా సైడ్ కాలవల్లో నీటి ప్రవాహం వెళ్లేటందుకు వీలుగా ఉండాలని, దానికి ముందస్తుగా మైనర్, మీడియం, మేజర్ డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులు చేస్తూ, నిరంతరం కాలువలో పూడికలు తీస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాకముందే డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తే, వర్షాకాలంలో రోడ్లపైన నీటి నిల్వలు వంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని కమిషనర్ అన్నారు. తదుపరి కోనేరు శ్రీధర్ వీధిలో ఉన్న లక్ష్మీపతి అప్పారావు సరోజినీ నగరపాలక సంస్థ పార్క్ ను సందర్శించారు. నిర్వహణలో ఎటువంటి జాప్యం ఉండరాదని, ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, ఉద్యానవన సిబ్బంది సమన్వయంగా ఉంటూ పార్క్ నిర్వహణ సక్రమంగా చేయాలని అధికారులను ఆదేశించారు. లయోలా కాలేజ్ రోడ్డు వద్ద గల మూడు బిన్నుల సెంటర్ లొకేషన్ ని సందర్శించారు. మూడు రంగుల చెత్తబుట్టలను అక్కడ పెట్టి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వ్యర్థలు వేరు చేసే ప్రక్రియ మరియు నిర్వహణ సెంటర్ ను సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపి నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# లక్షలాది రూపాయలు విలువైన నా సొత్తు నాకందించిన పోలీసులూ మీకు ధన్యవాదాలు

### కొత్తపేట పోలీసుల పనితీరు పై హర్షం వ్యక్తం చేసిన ఓ వివాహిత







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్షలాది రూపాయల విలువైన బంగారం, వెండి ఆభరణాలు కోల్పోయిన ఓ వివాహితకు చెందిన సొత్తును చోదించి గంటల వ్యవధిలో బాధితురాలి చేతిలో పెట్టిన కొత్తపేట పోలీసులు పనితీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. చిట్టినగర్ సొరంగం సమీపంలో నివాసం ఉంటున్న పిల్లా పార్వతి (28) గురువారం ఉదయం పొరుగూరు నుండీ ఇంటికి వస్తూఆటో లో బ్యాగ్ మార్చిపోయినట్లు.. కొత్తపేట పోలీసులకు పిర్యాదు చేసింది. తన కుటుంబ సభ్యులతో కలసి ఐదు రోజులు క్రితం విజయనగరం వెళ్లినట్లు తిరిగి గురువారం ఉదయం 10 గంటల సమయంలో విజయవాడ రైల్వే స్టేషన్ లో వెస్ట్ బుకింగ్ దగ్గర రైల్వే స్టేషన్ నుంచి బయటకు వచ్చి అక్కడ నుంచి అక్కడ నుంచి చిట్టినగర్ సొరంగం దగ్గరకు ఒక ఆటో బాడుగకు మాట్లాడుకొని ఆటో చిట్టినగర్ సొరంగం దగ్గరకు చేరుకోగానే ఫిర్యాదు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆటో దిగే క్రమంలో తన చేతిలో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ఆటోలోని మర్చిపోయినట్టు గ్రహించింది ఆ హ్యాండ్ బ్యాగ్ లో సుమారు రూ 5 లక్షల విలువైన ఐదు తులాల బంగారు వస్తువులు, 20 తులాల వెండి వస్తువులు పదివేల రూపాయలు నగదు, ఒక సెల్ ఫోను ఆ బ్యాగు లో ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తక్షణమే స్పందించిన టూ టౌన్ సి ఐ చిన కొండలరావు తమ సిబ్బందిని పంపి ఫిర్యాది ఆటో ఎక్కిన సమయము దిగిన సమయం.. ఆయా ప్రదేశాల్లో ఉన్న సి సి కెమెరాలు చెక్ చేసి ఆటో డ్రైవర్ నున్న దగ్గర గల కండ్రిక వెళ్లిపోగా సిసి కెమెరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అతని ఆటోని కనిపెట్టి పట్టుకొని ఫిర్యాదు కంప్లైంట్ లో ఉన్న బంగారుపు వస్తువులు, నగదు, ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదు ఇవ్వగానే తక్షణమే స్పందించి తమ పోగొట్టుకున్న బంగారు వస్తువులు తిరిగి ఇప్పించినందుకు ఫిర్యాది పార్వతి హర్షం వ్యక్తం చేసింది. కాగా ప్రయాణికురాలు ఏమరు పాటుగా మర్చిపోయిన బ్యాగుని సకాలంలో స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగించని ఆటో డ్రైవర్ కి పోలీసులు ""తమదైన శైలిలో"" కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఆటో డ్రైవర్లు తమంతట తామే ప్రయాణికులు మర్చిపోయిన సొత్తును స్వచ్ఛందంగా స్థానిక పోలీసులకు అప్పగించాలని .లేకుంటే నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సి సి కెమెరాలు (నిఘా నేత్రాలు)దృష్టిలో పడకుండా తప్పుకోలేరని కొత్తపేట సి ఐ కొండలరావు నగరంలో ఆటో డ్రైవర్ల ని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించండి

- 48వ డివిజన్లో టిడిపి నాయకులు ఎమ్మెస్ బేగ్ ప్రచారం
- కంటికి ఆపరేషన్ చేయించుకున్నా ప్రచారంలో పాల్గొన్న పేరాబత్తుల రమణ





**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నత విద్యావంతుడు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్. బేగ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం 48వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో బేగ్ కూటమి నాయకులతో కలిసి ఆలపాటిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రాయపరాజు వీధి, గండు మాల అచ్చమ్మ వీధి, తమ్మిన కనకమ్మ వీధి, సాధు జాన్ వీధి, బంకా బుల్లబ్బాయి వీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, టిడిపి నాయకులు బుద్ధ వెంకన్న, ఎంఎస్ బేగ్, నాగుల్ మీరా ఆదేశాల మేరకు తమ డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం తాము విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకై జరుగుతున్న కృషిని ప్రజలంతా అభినందిస్తున్నారని చెప్పారు. తాను కంటికి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర నాయకులు రాజు సోలంకి, సారిపల్లి రాధాకృష్ణ, 48వ డివిజన్ నాయకులు పిళ్ళా బంగారయ్య, బోయళ్ళ కృష్ణ ,భోగవల్లి నాగు, రాళ్లపూడి మాధవ, ఉప్పాడి రాము, పిల్లావెంకన్న, ఎస్కే నాగూర్ ,ఎస్కే సలీం, ఎస్కే అక్బర్, ఎస్కే సుభాని, ముచ్చుపల్లి శ్రీను, ఎం. రామకృష్ణ, ఎస్.కె నూర్బి, పేరా బత్తుల వీరకుమార్, రాయన రాజా, జనసేన నాయకులు కూర్మారావు, బిజెపి నాయకులు హరి, తెలుగు మహిళ నాయకురాళ్ళు ఈది పార్వతి, ఇలిపిళ్ళ లక్ష్మీ ,దాసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో దుర్గమ్మ గుడిలో లలితా పారాయణం





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో జరిగే పూజాదికాలు వన్ టౌన్ పోలీసు స్టేషన్లో కూడా నిత్యం జరుగుతున్నాయి. స్టేషన్ కి వచ్చే బాధితులు ముందుగా ఆ ప్రాంగణంలో వున్న శ్రీ కనకదుర్గమ్మ ని దర్శించుకుంటున్నారు. మానసిక స్వాంతన పొందుతున్నారు. వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు ఆధ్వర్యంలో నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాగురువారం సాయంత్రం 5 గంటలకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వెస్ట్ ఎసిపి శ్రీ కనకదుర్గా లలితా పారాయణ బృందం వారిచే లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అలాగే 108 రకాల నైవేద్యాలతో అమ్మవారికి నివేదన పూజలు చేశారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్ ను పరిశీలించిన ఆనం అరుణమ్మ






**సంగం, ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా లోని సంగం జడ్పీ హైస్కూల్ ను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సందర్శించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు విజయ దీపిక పుస్తకాలను అందజేసి పరీక్షలను విజయవంతంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో పలు సమస్యలు గురించి ఉపాధ్యాయులు జెడ్పీ చైర్పర్సన్ అరుణమ్మకి తెలియజేశారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాలెట్, ఎంఈఓ మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గెరిల్లా ఓపెన్ యాక్సీస్ ప్రాంతియ భాషలోనే సాంకేతిక పరిజ్ఞానం ఉండాలి

- స్వేచ్ఛఆంధ్ర ప్రదేశ్ సంస్థ ప్రతినిధులు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక వన్ టౌన్ లో ఉన్న పొట్టి శ్రీరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీపి.జి సెంటర్ లో స్వేచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సంస్థ వారు విద్యార్థులకు ఒక వర్క్ షాప్నిర్వాహించారు, ఈ సంస్థ సభ్యులు రెహ్మాన్ విద్యార్థులకు ప్రాంతియ భాషలోసాంకేతిక పరిజ్ఞానం ఎలా పెంపొందించుకోవాలో, ధాని ప్రాధాన్యతను వివరించారు..ప్రస్తుతం ఉన్న వికీపీడియాలో కొంత భాగము మాత్ర ప్రాంతీయ భాషాలోసమాచారం పొందు పర్చారు . ప్రపంచ వ్యాప్తంగా ఉండే అన్ని ప్రాంతియా బాషాలోసమచారణి పొందే విధముగా వివిధ యాప్స రావటం కోసం తామ వంతు క్రుషి చేస్తున్నట్టుఆయన తెలిపారు. గెరిల్లా ఓపెన్ యాక్సీస్ మేనిఫెస్టోను తెలుగులో కలశాలకంప్యూటర్ సిబ్బందిచే అవిష్కరించారు. ఈ వర్క్ షాప్ గురించి కళాశాల ప్రిన్సిపాల్డి.ఆర్. ఎస్.శరవణ కుమార్ మాట్లాడుతు ప్రాంతియా భాషలో సమచారం ఇంటర్నెట్లో అందుబాట్లో ఉంటే ప్రపంచం మొత్తం అన్ని విషయాల మీద అందరికి అవగహనాకల్పించ వచ్చని తెలిపారు ఈ కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థులు సిబ్బందీ పాల్గోన్నారు.

# వర్శిటీ పురుషుల హ్యాండ్ బాల్ విజేత కేబీఎన్ కళాశాల విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి, 20:(వార్తా ప్రభ ప్రతినిధి)**డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (మైలవరం)లో ఈ నెల 18, 19 తేదీలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలలో తమ కళాశాల జట్టు ఛాంపియన్షిప్ సాధించిందని కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి చెప్పారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పి తేజ, టి శివ నాగ కార్తీక్, జె సుభాష్, వి అరవింద్ బాబు, కే సంగీత్ కుమార్, పి సాయి తేజ, కె చందులతో కూడిన తమ కళాశాల జట్టు త్వరలో సేలం (తమిళనాడు)లోని పెరియార్ విశ్వవిద్యాలయంలో జరుగబోయే దక్షిణ భారతస్థాయి విశ్వవిద్యాలయాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా కృష్ణా విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించి, బహుమతులు అందజేశారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ హేమచంద్రరావును అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వర రావు, డాక్టర్ కె.రామకృష్ణ, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్ కూడా సభలో పాల్గొన్నారు.

# గౌరిశెట్టి నాగరాజును పరామర్శించిన జెకెఎస్ నాయకులు.....



**పెడన, ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ కాపు సంఘం ( జె కె ఎస్ )నియోజకవర్గ అధ్యక్షులు గౌరిశెట్టి నాగరాజు,( జి ఎన్ ఆర్ ) నాయనమ్మ గౌరిశెట్టి ఈశ్వరమ్మ 14 ఫిబ్రవరి న పరమపదించారు. ఈ సందర్భంగా గురువారం నాడు జాతీయ కాపు సంఘం నాయకులు, జి ఎన్ ఆర్ ను పరామర్శించడం జరిగినది. ఈ పరామర్శ కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం( జె కె ఎస్ ) కృష్ణా జిల్లా అధ్యక్షులు కూనసాని నాగబాబు మండల అధ్యక్షుడు అడ్డాల శేఖర్ మండల ఉపాధ్యక్షులు ముత్యాల రవి పెడన నియోజకవర్గం జాతీయ కాపు సంఘం యూత్ అధ్యక్షులు ఖాజా మణికంఠ మండల సలహాదారు ఏడుకొండలు , ఏనుగు బాలాజీ గుండం వెంకటేశ్వరరావు కొండ తదితరులు గౌరీశెట్టి నాగరాజును పరామర్శించారు..

# అగ్ని ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయి పరిశీలన

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగ్ని ప్రమాదాల నివారణకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం కార్మల్ నగర్ లోని సెయింట్ మేరీ విజయ కాన్వెంట్, చుట్టుగుంట లోని మెట్రో హోల్సేల్ మార్ట్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగకుండా ఖచ్చితంగా నివారణ భద్రత ఏర్పాట్లు పటిష్టంగా పాటించాలని, లేనిచో అనుమతులు ఇవ్వబడవని అన్నారు. తానే స్వయంగా సెయింట్ మేరీ విజయ కాన్వెంట్ ను సందర్శించి అక్కడున్న ఫైర్ సేఫ్టీ మేషర్స్ పరిశీలించారు. అగ్ని ప్రమాదం తలత్తిన వెంటనే ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి అంశాలపై ఫైర్ సిబ్బంది ముందుగానే అవగాహన కల్పించగా, ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ టెక్స్టింగ్గిషేర్ సరైన పద్ధతిలో వాడుతున్నారా లేదా వంటి విషయాలపై పరిశీలించారు. ప్రమాదం జరిగిన వెంటనే భయభ్రాంతులోకి లోనవ్వకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, సిబ్బంది ప్రజలను ఎలా కాపాడాలి వంటి అంశాల పై అక్కడున్న సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫైర్ ఎగ్జిట్లు ఎన్ని ఉన్నాయి, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అగ్ని ప్రమాదక నివారణ చర్యలు పటిష్టంగా పాటిస్తున్నారా లేదా వంటి విషయాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. మెట్రో కాంపౌండ్ మొత్తం తిరిగి ఫైర్ ఇంజన్ తిరగటానికి గల ప్రాంతం ఉందా లేదా అని తనఖీచేశారు. అక్కడున్న అగ్ని ని ఆర్పే పరికరాలు స్మోక్ డిటెక్టర్, ఫైర్ స్ప్రింక్లర్, ఈల్డ్ హైడ్రెంట్, తదితర అగ్ని ప్రమాద నివారణ పరికరాలు అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. కరెంటు పోయినా ఎమర్జెన్సీ ఎగ్జిట్ కనపడేటట్టు రేడియం స్టిక్కర్లు దారిలో ఉండాలని సూచనలు ఇచ్చారు. మెట్రో మార్ట్ లో సెట్ బ్యాక్ లో చిన్న లోపాలను గమనించి, ఉన్న లోపాలను అధిగమిస్తేనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ను జారీ చేస్తానని మెట్రో మేనేజర్ కు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపి నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రత్యామ్నాయ శక్తిగా మారుతున్న బీజేపీ

- జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్
- కొండపల్లిలో బిజేపీ కార్యాలయం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎన్టీఆర్ జిల్లాలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. కొండపల్లి అప్మెల్ సెంటర్ లో బీజేపీ పట్టణ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ముందుకు తీసుకెళ్తూ.. ప్రపంచానికి దీటుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. దేశంలో సుపరిపాలన కొనసాగిస్తున్నట్లే రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ ఐదేళ్లు సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేసి వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనితీరు ఉండబోతుందన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సభ్యత్వాలు కూడా పూర్తయ్యాయన్నారు. బూత్ కమిటీలు, మండల కమిటీలను నియమించి మైలవరం నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం వివిధ పార్టీల నుంచి తొమ్మిది మంది బీజేపీలో చేరారు. వారికి అడ్డూరి శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్, మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుధీష్ణ, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం మండలాల అధ్యక్షులు పయ్యావుల జయలక్ష్మి, చల్లా మల్లికార్జున్, పి.వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా నాయకుడు రేగళ్ల రఘునాథరెడ్డి, బొర్రా ప్రవీణ్, దాము భవాని, సేనాపతి నాగమణి, పల్లం కృష్ణకుమారి, చల్లా ఆంజనేయులు, కె.సత్యవతి, కూనాల యుగంధర్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (వార్తా ప్రభ ప్రతినిధి):-**ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఆఫీస్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమేపర్మినెంట్ పర్మినెంట్ చేయాలని వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 20 నా ఆందోళన, ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సనద్ధం కావాలని అన్నారు. మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన తెలియజేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీ కు అప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 15 సంవత్సరాల స్కూల్స్ స్వీపర్ల వేతనాల పెంచలేదని, సత్వరమే వీరి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన, రిటైర్మెంట్ అయినవారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ కార్మికుల వలె అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తమ్మిశెటి నరసింహారావు, వేముల తిరుపతిరావు, గుంజి మధుసూదన్ రావు, కుంచెం నాగరాజు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

**● వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ తో పాటు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడాలి ● ప్రొఫెషనల్స్ సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తా ● ఏపీ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లూరు భార్గవ్**



**విజయవాడ, ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఉన్న ప్రొఫెషనల్స్ సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తానని అంధ్రప్రదేశ్ స్టేట్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లూరు భార్గవ్ అన్నారు. గురువారం విజయవాడలో ఏపీసీసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రొఫెషనల్స్ హెడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు నేషనల్ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తికి, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి ముందుగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆధారాలు, విధానాలతో ప్రభుత్వ పథకాలు రూపకల్పన జరగాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలు బహిరంగంగా బీజేపీ కి మద్దతు ఇచ్చాయన్నారు. రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీహార్ కే ఎక్కువ నిధులు ఇస్తుందనీ, కేంద్రంలోని బిజెపి ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా చూపెడుతున్నారని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో పథకాలకి నిధులు విడుదల చేయాలన్నారు. ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలనీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికే ప్రచారమయ్యారని విమర్శించారు. గెలిచిన 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్ళాలనీ, జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జైలుకు వెళ్లిన వైసీపీ నేతలను పరామర్శిస్తున్న వై ఎస్ జగన్ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదనీ, పోలీసులపై జగన్ భాష అవమానకరమన్నారు. అధికారులను బెదిరించడం సప్తసముద్రాలు అవతల ఉన్న తీసుకువస్తాననడం దారుణమన్నారు. గత ఎన్నికల్లో ఓట్లు వేయడానికి ప్రజలు సప్త సముద్రాలు దాటి వచ్చి జగన్ ను కసిగా ఓడించారన్నారు. ప్రజలు మేధావులు కాబట్టే జగన్ ని ఇంటికి పంపించారనీ, జగన్ అసెంబ్లీ కి వెళ్లి రైతు బలవర్మనాలు, మిర్చి పంటకు మద్దతు ధర, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలపై స్పందించాలన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తారో, వెళ్ళరో ప్రజలకి చెప్పాలన్నారు. తమ వంతుగా రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రంలో వైయస్ షర్మిలారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీసిసి ఉపాధ్యక్షులు వి గురునాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైపూడి నాగేశ్వరరావు, నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వర రావు, షేక్ కుర్షిదా, బుర్ర రవిచంద్ర తదితరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెడ్ గా నూతనంగా నియమితులైన వల్లూరు భార్గవ్ నీ వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందించారు.

## నిబంధనలకు విరుద్ధంగా కళాశాల నిర్వహిస్తున్నారు

- ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ● ఆదిత్య కళాశాల గేటు ఎదుట విద్యార్థులు ధర్నా
- ఫైర్ సేఫ్టీ లేకుండా కళాశాలకు అనుమతులు?




**మచిలిపట్నం ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం స్థానిక ఈడేపల్లిలోని ఆదిత్య కళాశాల నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ధ్వజమెత్తారు. భవన నిర్మాణం పూర్తి కాకుండా యాజమాన్యం కళాశాల ప్రారంభించారని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదని కళాశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఆదిత్య కళాశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ ఆదిత్య కళాశాల యాజమాన్యం ఆంధ్ర రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నిర్వహిస్తున్నారని అన్నారు. మచిలీపట్నం ఆదిత్య కళాశాల భవనముకు ఎటువంటి అనుమతులు లేవని , వెంటనే మచిలీపట్నం ఆదిత్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా కళాశాల నిర్వహించడం పై విద్యార్థి నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే విద్యార్థి ప్రాణాలకు రక్షణ లేదని ఫైర్ సేఫ్టీ లేకపోవడం దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల భవనముకు అనుమతులు ఎలా ఇచ్చారు అని విద్యార్థి నాయకులు ప్రశ్నించారు. నిర్మాణ రంగంలో ఉన్న భవనమును అద్దెకు తీసుకొని కళాశాలను నిర్వహించడం పై పూర్తిస్థాయిలో విచారించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కళాశాల అనుమతులు రద్దు చేసి, మూసివేయాలని అన్నారు. మచిలీపట్నం ఆదిత్య కళాశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే వరకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు నిరసన తెలుపుతూనే ఉంటామని యాజమాన్యం కు అల్టిమేట్టం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని, ఎండి సాధిక్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రకాష్ గుడివాడ కార్యదర్శి, మచిలీపట్నం కార్యదర్శి జోలి, ప్రకాష్ మచిలీపట్నం అధ్యక్షులు, కె ఆనంద్, కిషోర్ బాబు, జిల్లా కో కన్వీనర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సంగం పొదుపు కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**







**సంగం, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం పొదుపు కార్యాలయం లో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ షాలెట్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి లు తమ గ్రామ పరిధి లో ఉన్న సమస్యల గురించి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ దృష్టికి తీసుకెల్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు, జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ ద్వారా మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేశామని తెలిపారు. సంగం మండలానికి జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి 12 పనులకు గాను 50 లక్షల 60 వేల రూపాయలు మరియు మండలం లోని వివిధ పనుల కోరకు జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ నుండి 8 పనులకు గాను 29 లక్షల రూపాయలను మంజూరు చేశామని అన్నారు. మండల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుండి ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటిసి రావుల లక్ష్మీ, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, డిప్యూటీ తహసీల్దార్ సంధ్య , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను కిడ్నాప్,అత్యాచారం కేసులో నిందితులకు మరణించే వరకు కఠినకారాగార శిక్ష జరిమానా విధించిన న్యాయస్థానం.

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన కేసులో నిందితులకు జీవిత కారాగార శిక్ష విధించారు. ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని, మహిళా పోలీసు స్టేషన్ లో నమోదైన క్రైమ్ నెం: 227/2022 యు/ఎస్ 366(ఎ),376(3), 376-డి ఏ ఐపీసీ, పోక్సో యాక్ట్ కేసులో నిందితులైన సిరిగిరి చంద్ర శేఖర్ ఎలియాస్ సాయి (24 ) అనురాజ్ ప్రకాష్ ఎలియాస్ శ్రీను ( 23 ) లపై నేరం ఋజువైనందున గురువారం విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని నిందితులకు మరణించే వరకు కఠినకారాగార శిక్ష (జీవించినంత కాలం), చంద్ర శేఖర్ ఎలియాస్ సాయికు రూ. 32,000/- , ప్రకాష్ కు రూ. 20,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ఫిర్యాది (మైనర్ బాలిక) తల్లిదండ్రులు చనిపోవడంతో తన తాత ఇంటిలో నివసిస్తున్నట్లు, ఇంటికి దగ్గరలోని స్కూల్ లో 8 వ తరగతి చదువుకునట్లు, 9వ తరగతి పెడన లోని స్కూల్లో ఉండి చదువుకుంటున్నట్లు, పటమట లో చదువుతున్న సమయంలో సాయి అనే యువకుడు పరిచయమైనట్లు, ఈ క్రమంలో అప్పుడప్పుడు ఫోన్ లో మాట్లాడుకుంటునట్లు, 2022 మే నెలలో ఇంటికి వచ్చిన తరువాత రాత్రి సమయంలో సాయి ఫోన్ చేసి బయటకు రమ్మని చెప్పినట్లు బయటకు వెళ్ళగా బైక్ పై ఎక్కించుకుని స్కూల్ కి తీసుకు వెళ్ళి అక్కడ రూమ్ లో బలవంతంగా శరీరకంగా కలిసినట్లు తరువాత ఇంటి దగ్గర దించినట్లు పోలీసులకు పిర్యాదు అందింది. రెండు రోజుల తరువాత సాయి బయటకు రమ్మని అడుగగా రాను అని చెప్పడంతో రూమ్ లో ఉన్న సమయంలో తీసుకున్న ఫోటోలను అందరికి చూపిస్తాను అని భయపెట్టి తీసుకువెళ్ళినట్లు, అక్కడ రూమ్ లో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు వారు సదరు బాలిక ను బలవంతంగా అత్యాచారం మానభంగం చేసి ఎవరికైనా చెపితే చంపుతాము అని బెదిరించి ఇంటి దగ్గర దించినట్లు, తరువాత జూన్ నెలలో స్కూల్ లో కి వెళ్ళిపోయినట్లు కొద్దిరోజుల తరువాత ఫిర్యాది వాళ్ళ పిన్ని ఇంటికి వెళ్ళిన సమయంలో కడుపు ఎత్తుగా ఉందని అడిగిన సమయంలో ఫిర్యాది జరిగిన విషయం చెప్పినట్లు సదరు విషయంపై మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై మహిళా పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన్నారు. దర్యాప్తు లో బాగంగా అప్పటి మహిళా పోలీసు స్టేషన్ ఏ.సి.పి. వి.వి.నాయుడు కి రాబడిన సమాచారం మెరకు వారి సిబ్బంధితో కలిసి పటమట దర్శిపేట ఏరియాకు చెందిన సిరిగిరి చంద్ర శేఖర్ ఎలియాస్ సాయి (24 ) ను, పటమట లంబాడీ పేట ఏరియాకు చెందిన అనురాజ్ ప్రకాష్ ఎలియాస్ శ్రీను ( 23 ) లను మరియు మరో జువైనల్ లను అదుపులోనికి తీసుకుని విచారించి సిరిగిరి చంద్ర శేఖర్ , అనురాజ్ ప్రకాష్, అరెస్ట్ చేసి కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగింది. జువైనల్ ను జువైనల్ కోర్ట్ నందు హాజరు పర్చారు. విచారణ అనంతరం నిందితులపై నేరం ఋజువైనందున గురువారం విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని నిందితులకు మరణించెంత వరకు కఠినకారాగార శిక్ష ( జీవించినంత కాలం) మరియు చంద్ర శేఖర్ ఏ సాయికు రూ. 32,000/-, ప్రకాష్ కు రూ. 20,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. అదేవిధంగా బాధిత బాలికకు జరిమానా నుండి రూ. 30,000/- మరియు ఐదు లక్షల రూపాయలను నష్టపరిహారం వచ్చే విధంగా చూడవలసిందిగా డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆథారిటీ వారిని ఆదేశిస్తు తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీమతి వి. కృష్ణ వేణి అప్పటి ఏ.సి.పి. వి.వి.నాయుడు , ప్రస్తుత మహిళా పి.ఎస్. ఏ.సి.పి. శ్రీమతి కె.లతాకుమారి , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వర రావు , సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 31 మంది సాక్షులను విచారించారు.

## కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలి

**ఎన్టీఆర్ జిల్లా బిజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్**
**రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఫతాఉల్లాహ్**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఫతాఉల్లాహ్ కూడా ఆలపాటి రాజా గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగాఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీయే కూటమి నేతలతో కలిసి వన్ టౌన్ లోని హిందూ హై స్కూల్, ఎమ్ ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుల ను గురువారం కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎనిమిది నెలల కూటమిపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించి , యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో అనుభవం కలిగిన వ్యక్తి ఆలపాటి రాజా అన్నారు. ఫతాఉల్లా మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం కలిగిన ఆలపాటికి పట్టభద్రులు మద్దతుగా నిలవాలని కూటమి ప్రభుత్వానికి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూటమినేతలు మైలవరపు దుర్గారావు, వెంపలి గౌరీ శంకర్, బ్రహ్మాజీ, మెండి జ్యోతి, పెంటపల్లి బాజీ, దినేష్, సత్య సాయి, పైలా సురేష్, దాడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల డీల్లీ బాట...

**అదిలాబాద్ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈరోజు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ ని కలవడానికి ఢిల్లీకి రావడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకి ధర్మేంద్ర ప్రధాన్ ని కలిసి మన తెలంగాణ రాష్ట్రం సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా ఇచ్చే పే స్కేల్ 40:60 రేషియో ప్రకారం సెంట్రల్ గవర్నమెంట్ యొక్క 60% రేషియోను ఇవ్వాలని కోరడమైనది అందుకు మంత్రి కచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని పెయింట్ శాలరీ అమలు చేసి మాకు ప్రతిపాదనలు పంపిస్తే అందులకు మేము ఆమోదం తెలపడానికి సిద్ధంగా ఉన్నాము అని చెప్పడం జరిగింది.

# తప్పుడు రిపోర్టు ఇస్తున్న ఎమ్మారై, సిటీ స్కానింగ్ సెంటర్

- టెక్నికల్ అసిస్టెంట్ లే రేడియాలజిస్టులు?
- ఆందోళనకు దిగిన రోగులు






మచిలీపట్నం ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)రేడియాలజిస్ట్ డాక్టర్ లేకుండా స్కానింగ్ సెంటర్ నిర్వాహణపై తీవ్ర స్థాయిలో ప్రజలు ధ్వజమెత్తారు. రోగి బంధువులు స్కానింగ్ సెంటర్ లో ఆందోళన చేశారు. సేకరించిన వివరాలు ప్రకారం మచిలీపట్నం 14వ డివిజన్ లో ఉన్న మచిలీపట్నం ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ లో వేల రూపాయలు ఖర్చు చేసి స్కానింగ్ పరీక్ష చేయించుకుంటే తప్పుడు స్కానింగ్ రిపోర్ట్ ఇచ్చారంటూ కొంతమంది రోగులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పెడన ఐదో వార్డుకు చెందిన వహీదా బేగం ఇటీవల మచిలీపట్నం ఎమ్మారై స్కానింగ్ సెంటర్ లో సిటీ స్కాన్ పరీక్ష చేయించుకుంది. అయితే ఈ పరీక్షలో తనకి ఎటువంటి ఇబ్బంది లేదని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. అయితే మరల డాక్టర్ వద్దకు వెళ్ళి తన ఇబ్బంది చెప్పగా వేరే స్కానింగ్ సెంటర్ కు రిఫర్ చేశారు. ఇంకొక స్కానింగ్ సెంటర్లో రోగి సీటీ స్కాన్ పరీక్ష చేయించుకుంది. సిటీ స్కాన్ రిపోర్ట్ లో రేడియాలజిస్ట్ డాక్టర్ ఇబ్బంది ఉందని తెలపడంతో వేల రూపాయలకు ఖర్చుపెట్టి మచిలీపట్నం ఎంఆర్ఐ ,సిటీ స్కానింగ్ సెంటర్ లో స్కానింగ్ పరీక్ష చేయించుకున్న ఫలితం లేకపోవడంతో రోగి బంధువులు ఆగ్రహంతో స్కానింగ్ సెంటర్ లో ఆందోళనకు దిగారు.మచిలీపట్నంలో ఎంఆర్ఐ ,సిటీ స్కాన్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారు అంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు ఖర్చు చేసి పరీక్ష చేయించుకున్న రోగులకు తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నారని సిటీ స్కాన్ యాజమాన్యంపై ధ్వజమెత్తారు. అయితే మచిలీపట్నం ఎమ్మారై స్కానింగ్ సెంటర్ లో రేడియాలజిస్ట్ డాక్టర్ లేకుండా కేవలం టెక్నికల్ అసిస్టెంట్ల పై మాత్రమే స్కానింగ్ సెంటర్ కొనసాగుతుందని , టెక్నికల్ అసిస్టెంట్లు అర కొరజ్ఞానంతో తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నారని దుయ్యబట్టారు.మచిలీపట్నం కు చెందిన కొంతమంది డాక్టర్లు ఈ సిటీ స్కాన్ నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. అయితే సిటీ స్కాన్ నిర్వహణను రేడియాలజిస్ట్ క్వాలిఫికేషన్ ఉన్న డాక్టర్ ఉండవలసి ఉండగా కేవలం టెక్నికల్ అసిస్టెంట్ల తో మాత్రమే స్కానింగ్ సెంటర్ కొనసాగుతోంది. స్కానింగ్ సెంటర్ యజమానులు అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి స్కానింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నారని రోగులు మీడియా ముందు వాపోయారు. కాగ రోగికి తప్పుడు స్కానింగ్ రిపోర్ట్ ఇచ్చారు అని ఆరోపిస్తున్న మచిలీపట్నం ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ను వివరణ కోరగా మచిలీపట్నం ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ లో రేడియాలజిస్టులు లేరు అని విజయవాడలో ఉన్న రేడియాలజిస్టు మాత్రమే టెలి కన్సల్టేషన్ రిపోర్ట్ చేస్తారని వివరణ ఇచ్చారు. అయితే మచిలీపట్నంలో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్ టెక్నికల్ అసిస్టెంట్లు మాత్రమే స్కానింగ్ తీయడం చూసుకుంటారని రిపోర్ట్ ను విజయవాడలో ఉన్న రేడియాలజిస్ట్ కు పంపుతామని దానిని చూసి రిపోర్ట్ ఇస్తారని టెక్నికల్ అసిస్టెంట్ అన్నారు. స్కానింగ్ కు వచ్చిన రోగి రిపోర్ట్ ఓవర్ లాప్ అయిందని దానిని మరల చూసుకుని సరైన రిపోర్ట్ ఇచ్చామని తెలిపారు.ఏది ఏమైనా ఇప్పటివరకు మచిలీపట్నం ఎమ్మారై, సిటీ స్కానింగ్ సెంటర్ పై కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎటువంటి తనిఖీలు నిర్వహించకపోవడం కొసమెరుపు గా కనిపిస్తోంది . జిల్లావ్యాప్తంగా రేడియాలజిస్ట్ లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి, పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సీఎం సభస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే లు చిట్టెం పర్ణిక రెడ్డి,శ్రీహరి,వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్



నారాయణపేట ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ రేపు సీఎం సభ ను విజయవంతం చేయాలి వేయి కోట్లతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారు రాష్ట్రంలో మొట్టమొదటి మహిళ సమాఖ్యతో నడిచే పెట్రోల్ పంప్ ప్రారంభిస్తారు మహిళలకు పెద్దపీట వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ రేపు మెడికల్ కళాశాల తో పాటు జరిగే పనులను ప్రారంభిస్తారు పేట ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతోంది నీరు చూస్తామో లేదో అనుకున్న కార్యక్రమం పనులు త్వరలో ప్రారంభం కాబోతోంది పేట ఎత్తిపోతల పథకం వస్తుందంటే మేము చాలా అదృష్టవంతులం మన జిల్లా వాసి అపరభగీరతుడు సీఎం అయినందునే మాకు ఈ ప్రాజెక్టు రాబోతుంది వలసల జిల్లాకు వలసలు వచ్చే విధంగా కాబోతోంది కొంత మంది ప్రతిపక్ష నాయకులు ఆయనను విమర్శిస్తున్నారు బీసీ బిడ్డగా బీసీ కులగణను స్వాగతించం అది నెరవేర్చిన ఘనత మన సీఎం కు దక్కింది 42 శాతం ఉన్న బీసీ లకు 42 శాతం టికెట్లు సాధిస్తాం ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేత నిర్ణయాలను మన సీఎం తీసుకున్నారు ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభిస్తారు మహిళలకు పెద్దపీత వేస్తుంది ఇందిరమ్మ రాజ్యం రేపు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నారు అన్నరు ఎమ్మెల్యేల తో పాటు మార్కెట్ చేర్మెన్ సదా శివ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సలీమ్ మాజీ కౌన్సిలర్ మహేష్ ఆర్టిఓ మెంబర్ పోషల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## సాగునీటి సంఘాల రాష్ట్ర సమాఖ్య గో-గ్రీన్ క్యాలెండరు, ఇంజనీరింగ్ డైరీ ని ఆవిష్కరించిన జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"కు అభినందనలు తెలిపిన డాక్టర్ నిమ్మల**



విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, జలవనరుల రంగ నిపుణులు, ఇంజనీరు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య తరపున సమాజంలో పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రస్తుత కుంభమేళా సమయంలో ఈనెలలో రాబోయే మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా గో-గ్రీన్ క్యాలెండర్ ను, ఇంజనీరింగ్ డైరీని స్వంతంగా రూపొందించారు. ఈ క్యాలెండర్ ను, డైరీని విజయవాడ ఎం.జి. రోడ్డులోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో ఈరోజు సాయంత్రం జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా, ఇంజనీరుగా ఆంధ్రప్రదేశ్ లో నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం, కృష్ణాజలాలపై ఆంధ్రప్రదేశ్ లో రైతులకు వున్న హక్కుల కోసం గత 28 సంవత్సరాలుగా సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధిగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విశేషంగా కృషి చేస్తున్నారని అభినందనలు తెలియజేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు అందరూ వారి పరిధిలో జలవనరుల రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల రంగ సమగ్రాభివృద్ధికి మంత్రివర్యులు డా? నిమ్మల రామానాయుడు విశేషంగా కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి 2014-2019 లో నీటి సంఘాల ప్రతినిధులు చేసిన నీరు-చెట్టు పనులకు సంబంధించి రైతులు వేసిన కోర్టు ధిక్కార పిటిషన్లు సంబంధించి 427 కోట్లు పెండింగ్ లో వుండగా ఈ వార్షిక బడ్జెట్ లో దీనికి రు.660 కోట్లు కేటాయించి ఇప్పటివరకు 340 కోట్లు చెల్లించారని, ఇంకనూ 127 కోట్లు చెల్లించటానికి బడ్జెట్ అందుబాటులో ఉండగా ప్రస్తుతం పెండింగ్ బిల్లులు అప్ లోడ్ చేయటానికి ఫ్రీజింగ్ ఉన్నదని దీనిని తొలగించాలని మంత్రి డాక్టర్ నిమ్మల దృష్టికి తీసుకురాగా త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి పెండింగ్ బిల్లులు రైతులకు చెల్లించటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అట్లాగే నాగార్జున సాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు 12 టి.ఎం.సి.లు సాగునీరు విడుదల చేయాలని కె.ఆర్.ఎం.బి. తెలంగాణకు ఉత్తర్వులు ఇచ్చిననూ నేటి వరకు 7 టి.ఎం.సి.లే అరకొరగా విడుదల చేశారని ఈ నీటి విడుదలను 1700 క్యుసెక్కులకు పెంచి 3వ జోన్ లో 2.36 లక్షల ఎకరాల్లో సాగుచేసిన మిర్చి, పత్తి, పొగాకు, జొన్న, మొక్కజొన్న, మామిడి తదితర పంటలను రక్షించాలని డాక్టర్ నిమ్మల దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని తెలంగాణ ఉన్నతాధికారుల దృష్టికి ఇప్పటికే తీసుకువెళ్ళామని త్వరలోనే సాగునీటిని 3వ జోను పెంచటానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని "ఆళ్ళ" తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొమ్మరెడ్డి రాజేష్, యార్లగడ్డ రవిబాబు (కృష్ణాజిల్లా), పామర్తి శ్రీనివాసరావు, కటారి కోటేశ్వరరావు (ఎన్.టి.ఆర్.జిల్లా), బొప్పుడి కాశీబాబు, రాపర్ల బాలకృష్ణ (ఏలూరు జిల్లా), నల్లజర్ల రవికుమార్, ఆరే పున్నారెడ్డి (గుంటూరు జిల్లా) తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక..

**- రోడ్డు ప్రమాదాల నివారణకు 100 శాతం సమన్వయంతో కృషిచేయాలి - స్వచ్ఛంద సంస్థలనూ కీలక భాగస్వాములను చేయాలి- 139 బ్లాక్ స్పాట్స్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలి - ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలి - ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలి - డీఆర్‌సీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

విజయవాడ, ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాజధాని ప్రాంతానికి ముఖద్వారమైన విజయవాడను ట్రాఫిక్ పరంగా క్రమశిక్షణతో కూడిన నగరంగా తీర్చిదిద్దడంలో సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని, ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు.గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకున్న చర్యలు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ అమలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం-%ూూుతీుఎ% (యాక్సనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా కమిటీలో చర్చించారు. 2024లో జిల్లాలో మొత్తం 1,343 రహదారి ప్రమాదాలు జరగ్గా.. 431 మరణాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. ఈ మరణాల్లో జాతీయ రహదారులపై ప్రమాదాల వల్ల 212, రాష్ట్ర హైవేలపై ప్రమాదాల వల్ల 79, ఇతర రహదారులపై ప్రమాదాల వల్ల 140 సంభవించాయని వివరించారు. సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీ ఇతర భాగస్వామ్య పక్షాలు పటిష్ట సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. ఎన్‌హెచ్-16పై 17 బ్లాక్‌స్పాట్‌లు, ఎన్‌హెచ్-30పై 17, ఎన్‌హెచ్-65పై 49, ఎస్‌హెచ్-192పై 1, ఎస్‌హెచ్-236పై 3, ఎస్‌హెచ్-32పై 3, ఇతర రహదారులపై 49 మొత్తం 139 హాట్‌స్పాట్‌లను గుర్తించినందున, ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదమూ జరక్కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి ముమ్మందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ప్రతినెలా తప్పనిసరిగా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.**ట్రాఫిక్ డేటాను సమగ్రంగా విశ్లేషిస్తున్నాం: సీపీ ఎస్‌వీ రాజశేఖర బాబు** జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైమ్ డేటాను విశ్లేషిస్తున్నామని.. ఆ ఫలితాల ఆధారంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్



ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామన్నారు. రహదారుల వెంబడి ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిస్టమాటిక్ పార్కింగ్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ రాజశేఖరబాబు వెల్లడించారు.సమావేశంలో డీసీపీలు గౌతమిశాలి, కేఎం మహేశ్వరరాజు, కేజీవీ సరిత, ఎం.కృష్ణమూర్తి నాయుడు, డీటీసీ ఎ.మోహన్, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ టి.సత్యనారాయణ తదితరులతో పాటు వీఎంసీ, పోలీస్, ట్రాఫిక్, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదిని మండలికి పంపించడంలో భాగస్వాములు కండి

**రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపించే బాధ్యత కూటమిది**
**బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం ఫిబ్రవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్ శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. మచిలీపట్నంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. విద్యా వేత్త, రాజకీయ నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్. గత ఎన్నికల్లో తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించినా.. నాదెండ్ల మనోహర్ గెలుపు కోసం అలుపెరుగక శ్రమించారు. నాటి త్యాగానికి ప్రతిఫలంగానే నేడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ప్రకటించారు. సౌమ్యుడు, విద్యా వేత్తను గెలిపించుకుని పెద్దల సభ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేద్దామన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనలో అవస్థలపాలైన రాష్ట్రాన్ని క్రమంగా కాపాడుకుంటూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో ముందుకు నడుస్తున్నం. ప్రజల ఆస్తుల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి దుర్మార్గాలపై పోరాటాలు చేసిన ఘనత న్యాయవాదులదే. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం. హైకోర్టును కర్నూలు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తే.. అమరావతిలో నిలిపి, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. ఆదాయం లేదు, ఉద్యోగ, ఉపాధి అవకావాల్లేవు. భవిష్యత్ మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారు. స్కూళ్లు ప్రారంభమయ్యే నాటికి కొత్త ఉపాధ్యాయుల నియామకాన్ని పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. రాష్ట్ర ఆదాయం పెంచడం కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నాం. గత ఐదేళ్లలో రాష్ట్రం నుండి తరలిపోయిన వారు కూడా తిరిగి వస్తున్నారు. భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామాల్లో ఉపాధి హామీ, రోడ్ల నిర్మాణం, పోలవరం, అమరావతి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నాం. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నాం. త్వరలోనే లా నేస్తం, తల్లికి వందనం పథకాన్ని స్కూళ్లు ప్రారంభమయిన వెంటనే అమలు చేస్తాం. రైతు భరోసాను కూడా అందించబోతున్నాం.**బందరు చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజెబుదాం** వారంలో ఒక రోజు స్కూల్ పిల్లలు బందరు జిల్లా కోర్టును పరిశీలించేందుకు అవకాశం కల్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చిన్నతనంలో తనకు జిల్లా కోర్టుతో ఉన్న బంధాన్ని నెమరువేసుకున్నారు. ఇక్కడి నుండి జారీ చేసిన జడ్జిమెంట్ కాపీని విద్యార్థులకు చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1882 నుండి జడ్జిమెంట్ కాపీలను ఇక్కడ భద్రపరచడం సంతోషకరమని, వాటిని భవిష్యత్ తరాలకు చూపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బందరు చరిత్రను మొత్తాన్ని భవిష్యత్ తరాలకు చూపించాలని, అప్పుడే మనమేంటో, మన బందరు విశిష్టత ఏంటో పిల్లలకు తెలుస్తుందని అన్నారు. బందరు అభివృద్ధిలో న్యాయవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గెలుపు ఎప్పుడో ఫిక్స్ అయిపోయిందని, కాకపోతే మెజార్టీపైనే ప్రస్తుతం దృష్టి సారిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కొనకళ్ల జగన్నాథరావు , గోపీ చంద్ , శావల దేవదత్ , బాబాప్రసాద్ , గోపు సత్యన్నారాయణ , మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




ప్రపంచంలో ఏ ఇతర ప్రాణికీ లేని గొప్ప లక్షణం భాష .మానవుడు కలిగి ఉన్న వాటన్నింటిలో అత్యంత అమూల్య సంపద భాష. ఈనాడు మానవుడు సాధించిన అభివృద్ధికి ఆధారం మరియు పునాది భాష అంటే అతిశయోక్తి కాదు.భాష దైవదత్తమో... లేక మానవ కల్పితమో... ఇంతవరకు ఇదిమిద్దంగా తెలియకపోయినా, భాష మానవునికి లభించిన ఒకానొక అపురూప అపూర్వ వరం అనే విషయం నిర్వివాదాంశం.ఇతర వ్యవస్థల వలే భాషా వ్యవస్థ కూడా క్రమబద్ధమైనది.భాష లేకుంటే మానవ సంబంధాలు అస్తవ్యస్తమవుతాయి.ఒకరి అభిప్రాయాలు ఆలోచనలు మరొకరికి తెలియచేయుటకు అవకాశమే లేకుండా పోతుంది.దీని ద్వారా మానవ పురోగతి గణనీయమైన స్థాయిలో మందగిస్తుంది.ఒక్క మాటలో చెప్పాలంటే భాష లేని మానవ సమాజాన్ని ఊహిస్తే... భవిష్యత్తు అగమ్యంగా గోచరిస్తుంది.శిశువు పుట్టినప్పటి నుండి ఏ భాషా వాతావరణంలో పెరుగుతాడో ఆ భాషే సహజంగా అలవడుతుంది.ఆ భాషే ఆ శిశువుకు 'మాతృభాష' అవుతుంది .మాతృభాష మనోగత భావజాలాన్ని కంఠ ధ్వనుల ద్వారా వ్యక్తం చేసేందుకు తోడ్పడుతుందని చెప్పవచ్చు.ఈ కంఠ ధ్వనుల వ్యక్తిగతనకు తోడ్పడే అవయవం నాలుక దీన్ని ఆంగ్లంలో టంగ్ అంటారు.ఈ కారణంగా భాషను టంగ్ అని, లాంగ్వేజ్ అని వ్యవహరిస్తారు.సమాజం ఏర్పరచుకున్న భాష సమాజం యొక్క అభివృద్ధికి,మనుగడకు తోడ్పడుతుంది.ప్రజలు తమ స్థానిక మాతృభాష లేదా స్థానిక భాష పట్ల అనురాగం కలిగి ఉంటారు.కాబట్టి శాస్త్ర విజ్ఞానం మాతృభాషలోనే పూర్తిస్థాయిలో అర్థమవుతుంది.విద్యాబోధనవల్ల సహజంగా ఉండే సృజనాత్మకత అవగాహన,గ్రహణసామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయని అనేకమంది శిశు మనస్తత్వ శాస్త్రవేత్తలు,విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. జపాన్, రష్యా,జర్మనీ,చైనా మొదలైన దేశాలు తమ మాతృభాషనే బోధనా భాషగా చేసుకోవడం వలననే ఆ దేశాలు వైజ్ఞానిక రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానంలోనూ సాటిలేని దేశాలుగా నిలుస్తున్నాయి అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. 2002లో యునెస్కో సంస్థ ప్రపంచవ్యాప్తంగా 3,000 మాతృభాషలు ప్రమాదం అంచున ఉన్నాయని ప్రకటించింది.ప్రపంచీకరణ నేపథ్యంలో ఇలా కొన్ని వేల మాతృభాషలు అంతరించిపోతున్నాయంటే దీనికి కారణం 'ప్రపంచీకరణ' అనే ముసుగులో కొన్ని పాశ్చాత్య భాషలు ప్రవేశించి,మాతృభాషకు స్థానం లేకుండా చేస్తున్నాయి.1952 ఫిబ్రవరి 21వ తేదీన బంగ్లాదేశ్ లోని భాషాభిమానులు తమ మాతృభాష అయిన 'బెంగాలీ'ని రక్షించుకునేందుకు ఉద్యమం చేయగా,పాకిస్తాన్ ప్రభుత్వం అణచివేయడానికి విఫల యత్నం చేసింది.ఢాకాలో ఉద్యమకారులపై జరిపిన కాల్పులలో నలుగురు ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రాణాల కోల్పోయారు.ఈ సంఘటన అంతర్జాతీయ సమాజాన్ని కలిసివేసింది.ఒక భాషీయుల మీద వేరొక భాషను బలవంతంగా రుద్దడం హేయమైన చర్యగా ఎందరో నిరసించారు. పాకిస్తాన్ ప్రభుత్వం అంతర్జాతీయ వత్తిడికి తలొగ్గి అధికార భాషగా బెంగాలీని గుర్తించింది.అప్పటినుండి బంగ్లా ప్రజలు ఈరోజుని 'భాషోద్యమ అమరుల సంస్మరణ దినం' (%ూష్టుుష్ట్రవవఎ ఋుఎ%) గా జరుపుకుంటున్నారు.మాతృభాష కోసం అమరులైన భాషా సేవకులను కన్నా బంగారు భూమి బంగ్లాదేశ్ భాషా ప్రపంచానికి ఆదర్శప్రాయమైన దేశం బంగ్లాదేశ్.1999 నవంబర్ 17వ తేదీన ఐక్యరాజ్యసమితి మద్దతుతో యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' గా అధికారికంగా ప్రకటించింది.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తమ మాతృభాషల సాంస్కృతిక,వారసత్వాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. కెన్యా,దక్షిణాఫ్రికా, మలేషియా,భారతదేశం ఇంకా మరికొన్ని తూర్పు ఆసియా దేశాలలో ప్రజలు ఇంగ్లీషు వ్యామోహంతో మాతృభాష పట్ల నిరాదరణను చూపుతున్నాయని, మాతృభాష రాకపోతే.., పోయేదేమీ లేదనే భావన బలీయంగా ఉందని యునెస్కో గుర్తించింది. 2009 మే 16వ తేదీన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రపంచంలోని అన్ని దేశాల ప్రాంతాల ప్రజలు మాట్లాడుకునే భాషలను సంరక్షించే కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం చేసింది.చరిత్ర పూర్వ యుగాలలోనే గణిత భౌగోళిక శాస్త్రవేత్తలు కూడా తెలుగువారిలో ఉన్నారు.భారతదేశానికి శాలివాహన శకాన్ని అందించిన ఘనత కూడా తెలుగువారిది. ఇంతటి విశిష్టమైన ఖ్యాతిగాంచిన తెలుగువారి మాతృభాష తెలుగు. ఈ తెలుగుకు కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉంది.దాని ఘనతను ఇనుమడింపజేసి రాబోయే తరాలకు అందించాలనే ఏకైక లక్ష్యంతో తెలుగు వారు అందరూ ఏకమై తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా కల్పించాలని ఆందోళన చేశారు.అందరి సమిష్టి కృషి ఫలితంగా 2008లో తెలుగు భాషకు ప్రాచీన భాష హోదాను కేంద్ర ప్రభుత్వం కల్పించింది.దాంతో గ్రీకు,లాటిన్, సంస్కృతం,చైనా,జపాన్ మొదలైన భాషల సరసన తమిళ,కన్నడ భాషలతో పాటుగా ప్రాచీన హోదా సాధించుకున్న సజీవ భాషగా తెలుగు ప్రపంచ గుర్తింపు పొందింది.ఉన్నతి కోసం ఇతర భాషలను నేర్చుకున్నా...మాతృ భాషను విస్మరించి నిర్లక్ష్యం చూపకూడదు.'ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని'అంటూ విదేశాల్లో ఉన్న తెలుగు వారు తెలుగు ప్రాసస్యం కాపాడుట కోసం అమెరికాలో- 'ఆటా' (అమెరికా తెలుగు సంఘం), ఉత్తర అమెరికాలో - 'తానా' (ఉత్తర అమెరికా తెలుగు సంఘం), 'సిలికానాంధ్ర తెలుగు సంఘం' వంటి సంఘాలు,'భారత దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఢిల్లీ-ఢిల్లీ తెలుగు సాహితీ','దక్షిణ భారత నటీనట సమాఖ్య','ఆంధ్ర వనిత మండలి','ఆంధ్ర విద్యా సంఘం','ఆంధ్రప్రదేశ్ భవన్','సాహితీ వేదిక', 'శ్రీ లలిత కళావాహిని' మొదలైనవి,మహారాష్ట్ర- ముంబై కేంద్రంగా అశోక్ కంటే నేతృత్వంలో తెలుగు భాష నా ప్రాణం అనే సబ్ టైటిల్ తో'ఏకె తెలుగు మీడియా', పశ్చిమ బెంగాల్-'ఆంధ్ర సంఘం'ను,కేరళ-'తెలుగు సాంస్కృతిక సంఘం' మొదలైన సంఘాలను స్థాపించుకొని క్రమం తప్పకుండా వివిధ భాష సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తున్నారు.పాఠశాలల్లో తెలుగు లేకపోయినా ఇంట్లో తెలుగు భాష మాట్లాడుతున్నారు.తమ పిల్లలకు తెలుగు భాష నేర్పుతున్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం ద్వారా వ్యవస్థ పైన ఉన్న బాధ్యతలు మరొక్కసారి గట్టిగా గుర్తు చేయగలుగుతాం.బహు భాషా ప్రపంచంలో మాతృభాషలో ప్రాథమిక విద్య అనేది యునెస్కో సంస్థ ప్రపంచ మేధావులు ముందు ఉంచుతున్న ఒక పెద్ద బాధ్యత. మానసిక శాస్త్రవేత్తలు చూపించిన మార్గం ఇది.విద్యా మాధ్యమం ఏదైనా ప్రాథమిక విద్యలో మాతృభాషను సమానంగా నేర్పించవలసిన బాధ్యత ఉంది. పిల్లల్లో మాతృభాష పట్ల ద్వేషాన్ని కాకుండా ప్రేమ,గౌరవాలను పెంచేదిగా విద్యా వ్యవస్థ ఉండాలి. మహాత్మా గాంధీజీ చెప్పినట్లుగా "మాతృభాష తృణీకారం, మాతృమూర్తి తిరస్కారమే"నని గ్రహించాలి.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్న ప్రతి ఒక్కరూ తమ తమ మాతృభాషల సాంస్కృతిక,వారసత్వాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలి.

**-కొల్లాబత్తుల సూర్య కుమార్.**

# ఒలంపియాడ్ పోటీలలో విద్యాలయ విద్యార్థులకు పతకాలతో పాటు నగదు బహుమతులు..




**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఇటీవల 'స్కాలర్స్ ఇంటెగ్రల్ మ్యాథ్స్ ఒలింపియాడ్స్, హైదరబాద్ (ఎస్ఓఎస్) వారు రెండు స్థాయిలలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్ & సైన్సు ఒలింపియాడ్ పోటీలలో మ్యాథ్స్ విభాగంలో విద్యాలయ విద్యార్థలు వళ్ళూరిపల్లి చైతన్య (6వ తరగతి) కి స్టేట్ 2వ ర్యాంక్ పతకం తోపాటు 1000/-రూపాయల నగదు బహుమతి ఏడవ తరగతి విద్యార్థి మసిముక్కు రామ్ కుమార్ కి స్టేట్ 3వ ర్యాంక్ 500/-నగదు బహుమతి. 8వ తరగతి విద్యార్థి గుళ్ళపల్లి ఉమేష్ చంద్ర 3వ ర్యాంక్ తో పాటుగా రు॥500/- నగదు బహుమతి మరియు సైన్సు విభాగంలో ఆరవ తరగతి విద్యార్థిని సభవత్తుల శ్రీనిధి రాష్ట్రస్థాయి లో 3వ ర్యాంక్ సాధించి పతకం తో పాటు 500 రూపాయల నగదు బహుమతి పొందారు. ఈ సందర్భంగా గురువారం విద్యాలయ స్కూల్ జరిగిన అభినందన సభలో విద్యాలయ డైరక్టర్ విజయభాస్కర్ పతకాలతో పాటు నగదు బహుమతి విద్యార్థులకు అందజేశారు. ఈ సమావేశంలో ఐఐటి ప్రోగ్రాం ఇంచార్జి చీకుర్తి కిరణ్మయి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపద, సానుకూల శక్తిని ఆకర్షించడానికి అక్వేరియం..

● గుడివాడలో అక్వేరియం డే సందర్భంగా అవగాహన కార్యక్రమాలు..




**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో గ్రోవెల్ ఫీడ్ వారితో సంయుక్తంగా వరల్డ్ అక్విరియమ్ డే సందర్భంగా స్టేడియంలో అక్విరియం ప్రదర్శన, మన ఇంట్లో ఉంటే కలిగే ప్రయోజనాలు, ట్రెస్, వత్తిడి, బి. పి, షుగర్ పై ప్రభావం మరియు పిల్లలు ఎక్కువ గా సెల్ తో నిమగ్నం అవ్వడాన్ని నిరోధించడం వారుకూడా అక్విరియం తో పొందే ఆహ్లాదం, మానసిక ఆనందం, మాత్స్య యంత్రం గురించి బీసం మేడమ్ చక్కని అవగాహన కల్గించారు. ఇందులో వాకర్స్ ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ పొన్నూరు రామకృష్ణ, అర్జా ప్రసాద్, క్రికెట్ కోచ్, ఆల్ వాకర్స్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు. **ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో..** గురువారం ఫిబ్రవరి 20వ తారీఖున ఉదయం 8 గంటలకు ఎన్టీఆర్ స్టేడియం గ్రౌండ్‌లో వరల్డ్ అక్వేరియం డే సందర్భంగా రంగు చేపలు పెంపకం, వాటిని మన ఇంట్లో పెంచు కుంటే కలిగే ఆరోగ్య లాభాలు గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ, వాకర్స్ మిత్రులు సిహెచ్ మల్లిక్, స్వరమాధురి శ్రీనివాస్, కసెట్టి ఉమామహేశ్వరరావు, పంది నాంచారయ్య, సామి రామ్మోహన్ రావు, ఎం వీరశేఖర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కె ఎస్ లక్ష్మణరావును గెలిపిద్దాం



**కోడూరు, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రాబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో యుటిఎఫ్ అభ్యర్థి పలు ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన కె ఎస్ లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ గురువారం కోడూరులోని పలు విద్యాసంస్థల వద్దకు, పట్టభద్రుల ఇళ్లకు గ్రాడ్యుయేట్స్ కలిసి కేఎస్ లక్ష్మణరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆవుల బసవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి మోహన్ రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మర్రాపు పోలినాయుడు, మత్స్య కార్మిక సంఘం నాయకులు కొప్పనాతి తాతయ్య, ప్రజా సంఘాల నాయకులు మెండు బాలకృష్ణ, రేపల్లె యోగ ప్రకాష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి కనకారావు, అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అనూష దంపతులకు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఆశీస్సులు



**కోడూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కోడూరు మండలం పిట్టల్లంకలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య సోదరుడు మర్రె కన్నయ్య కుమార్తె అనూష - శ్రీహర్ష వివాహ మహోత్సవం జరిగింది. అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ,నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ దంపతులు, ఏపీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, విచ్చేసి నూతన వధూవరులకు ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఒకే ప్రదర్శనలో మూడు రికార్డ్స్ సాధించడం అభినందనీయం..

● కాకినాడ ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ ● గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సాధించిన కాకినాడ ఎన్.సిసి విద్యార్థులు



**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** రిపబ్లిక్ డే ఉత్సవాలు నెల రోజులపాటు ఢిల్లీలో కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో జరిగాయని, ముగింపు ఉత్సవాల్లో భాగంగా గత నెల జనవరి 27న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు ఎన్‌సీసీ ర్యాలీని నిర్వహించి దాదాపు 900 మందితో నృత్యం ప్రదర్శించి 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్' సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని, కాకినాడ నుంచి హాజరైన తొమ్మిది మంది విద్యార్థులకు 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్' తోపాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, రికార్డ్ ఆఫ్ ఇండియా సాధించడం ఎంతో అభినందనీయమని కాకినాడ ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ మీడియాకు తెలిపారు. గురువారం కాకినాడ ఎన్సిసి ప్రధాన కార్యాలయంలో ఇటీవల గిన్నిస్ ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా 3ఆంధ్ర ఏ.ఎన్.ఓ కెప్టెన్ డాక్టర్ ప్రమీల రాణి మాట్లడుతూ 12 డైరెక్టరేట్ల నుంచి 900 మంది నృత్యం చేయగా రెండు నిమిషాల్లో ప్రపంచ రికార్డులు సాధించారని తెలిపారు. అందులోఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ డైరెక్టరేట్ల నుంచి మొత్తం పది మంది వెళ్ళగా తొమ్మిది మంది ఆంధ్రనుంచి 9మంది (14ఎ నుంచి నలుగురు, 17ఎ నుంచి ముగ్గురు, 3ఎ నుంచి ఇద్దరు) 2టి నుంచి ఒకరు వెళ్ళారు.ఎస్.యు.ఓ 17ఎ శ్రీచరిత, 3ఎ ఎల్.సి.పి.ఎల్ సురజాక్షి మాట్లాడుతూ తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం, ఎన్.సి.సి అధికారులు ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రధానమంత్రి ముందు నృత్యం ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు సంపాదించడం సమాజంలోనూ బంధుమిత్రులలో ఎంతో గౌరవం పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ 4ఆంధ్ర గర్ల్స్ బెటాలియల్ ఆఫీసర్ కల్నల్ బలివేంద్ర సింగ్,17ఆంధ్ర లెఫ్టినెంట్ కల్నల్ జిసి పాండే ,వివిధ ఎన్సిసి యూనిట్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# పాదగయ క్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ మాధవ్



**పిఠాపురం, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈనెల 26 వ తేదీన జరగ బోయే మహాశివరాత్రి దృష్ట్యా బందోబస్త్ ఏర్పాట్లను, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గురువారం పరిశీలించారు.భక్తుల స్నానం ఆచరిం చే పుష్కరిణిని పరిశీలించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండే విధంగా తగు సూచనలు చేశారు.ఆయన వెంట కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, పిఠాపురం సిఐ శ్రీనివాస్, పిఠాపురం ఎస్సై మణికుమార్, ఆలయ ఈఓ జగన్మోహన్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే వార్డు పర్యటనలు : ఎమ్మెల్యే రాము

● 17వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే.. ప్రజలతో మమేకమవుతు ద్విచక్ర వాహనంపై తిరిగిన ఎమ్మెల్యే రాము దృష్టికి తమ సమస్యలు తీసుకొచ్చిన స్థానికులు



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** నేరుగా వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికి కృషి చేసేందుకే వార్డు పర్యటనలు నిర్వహిస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే రాము పట్టణంలోని 17వ వార్డులో.. గురువారం విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమవుతూ ద్విచక్ర వాహనంపై తిరిగిన ఎమ్మెల్యే రాము దృష్టికి స్థానికులు తమ సమస్యలు తీసుకువచ్చారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము.. పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు.. ఇతర సమస్యలను కూడా త్వరగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాల్లో మరియు పట్టణంలోని వార్డుల్లో స్వయంగా పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వార్డులకు వచ్చినప్పుడు తనను కలవలేకపోయిన ప్రజలు.. ప్రజావేదిక కార్యాలయంలో తమ సమస్యల అర్జీలను ఇవ్వవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యక్తిగతంగా నేను, ప్రజా వేదిక కార్యాలయం నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో 17వ వార్డు కూటమి నాయకులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సాయన గాంధీ పుట్టినరోజు వేడుకలు..

● పార్టీలకు అతీతంగా పాల్గొన్న గుడివాడ నాయకులు, కాపు సంఘ నేతలు మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు..





**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గురువారం పట్టణ వ్యాపార ప్రముఖులు సాయన గాంధీ గారి 63వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి హనుమంతరావు లు గాంధీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేస్తూ.. కేక్ తినిపించారు. కేక్ కటింగ్ అనంతరం అన్న క్యాంటీన్ లో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ ప్రముఖులు సుంకర గాంధీ, పంచకర్ల వెంకట్, సాయన కృష్ణమూర్తి, గుత్తా చంటి, వైసీపీ నారాయణరెడ్డి, కందుల రవి, కాపు సేవా సమితి వ్యవస్థాపకులు పొన్నూరు రామకృష్ణ, అళ్ళ చెన్నకేశవరావు, పొంగులేటి జయరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, టిడిపి నాయకులు సాంబయ్య, మరియు టౌన్ కమిటీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు శాయన గాంధీ పుట్టినరోజు సందర్భంగా ది గుడివాడ వాకర్స్ సభ్యులు ప్రెసిడెంట్ డి.వి సత్యనారాయణ, ట్రెజరర్ చలువాది మోహన రావు, శాయన రాజేష్, బొగ్గరపు తిరుపతయ్య, ఎం.సి హెచ్ నారాయణ రెడ్డి, వీరశేఖర్, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, చిన్నం గంగాధర్ రావు, సిహెచ్ మల్లిక్, బత్తెన శ్రీనివాస్, చంద్రశేఖర్, మంగరాజు లతో పాటు అనేకమంది వాకర్స్ సభ్యులు పాల్గొని శాలువాలు తోను, పుష్పగుచ్చాలతోనూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా ఉద్యోగులు పోటీల్లో పాల్గొనండి..

● ఏపీ ఎన్‌జీజీవో మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల కుమారి



**విజయవాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు నిర్వహించనున్న ఆటపాటలు, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల కుమారి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 4, 5 తేదీల్లో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, ఏపీ ఎన్‌జీజీవో హోంనందు నిర్వహించే మహిళల ఆటపాటలతో పాటు వివిధ పోటీలపై గురువారం మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల కుమారి ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సందర్శించి, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఏటా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మార్చి 4, 5వ తేదీల్లో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, గాంధీనగర్ ఏపీ ఎన్‌జీజీవో హోం నందు పలు విభాగాల్లో ఆటల పోటీలను నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో పరుగు, నడక, టగ్ ఆఫ్ వార్, టెన్నీ క్వాయిట్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్‌వంటి పోటీలను నిర్వహిస్తున్నామని.. గాంధీనగర్ ఏపీ ఎన్‌జీజీవో హోంలో క్యారమ్స్, చెస్, వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, నృత్యం వంటి అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకుచెందిన మహిళా ఉద్యోగులు పోటీల్లో పాల్గొనేందుకు తరలివస్తారన్నారు. పోటీలకు ఆతిథ్యమిచ్చే ఎన్‌టీఆర్ జిల్లా మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని నిర్మల కుమారి పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో రవాణాశాఖ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరి, ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ మహిళా కార్యవర్గ సభ్యులు రాజ్యలక్ష్మి, మాధవి, కె.శివలీల, విజయశ్రీ, రవాణా సంఘం ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, ఎస్ స్టి ఎ యూనిట్ అధ్యక్షులు ఎల్ వి ఆర్ కిషోర్, ఏపీ ఎన్‌జీజీవో నగరశాఖ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు సీహెచ్ మధుసూదన్‌రావు, పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా సిద్ధంగా ఉంచాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ..



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఈనెల 27న నిర్వహించే పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సామగ్రి పంపిణీకి గుడివాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ను గురువారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఎస్పీ ఆర్. గంగాధర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కీలక ఘట్టం డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల నుండే ప్రారంభం అవుతుందన్నారు. ఇక్కడ నుండే పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సులను పంపిణీ చేస్తారన్నారు. ఒక్కొక్క డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లో నాలుగు కౌంటర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 27 గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. గుడివాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నిక సామాగ్రి తరలించడం జరుగుతుందన్నారు. వీటిలో గన్నవరం, బాపులపాడు ఉంగుటూరు, పెదపారుపూడి, నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో 23 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రంలో నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయనున్నామని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు వీలుగా సెక్టార్ రూట్ వారిగా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. పరిశీలనలో గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఏపియుడబ్ల్యుజె స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా "విజయ్"



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కృష్ణాజిల్లా తరపున గుడివాడ నుండి సిహెచ్ విజయ ప్రసాద్ (విజయ్) ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన విజయప్రసాద్‌ను ఏపియుడబ్ల్యుజె అనుబంధ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గూడపాటి రాజు, జబీబుల్లాలు అలాగే యూనియన్ నాయకులు గూడపాటి గోపాలకృష్ణ, పాత శ్యామ్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

# 23న వాసవీ క్లబ్ కపుల్స్ ప్రమాణ స్వీకారం

VASAVI CLUBS INTERNATIONAL
Live to Serve
VASAVI CLUBS INTERNATIONAL HUMANITY COMMUNITY 2025

**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** వాసవీ క్లబ్ కపుల్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 9గం॥లకు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనాధ్యక్షునిగా పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబి), ప్రధాన కార్యదర్శిగా పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, కోశాధికారిగా పెదమల్లు గంగాధరరావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపాధ్యక్షులుగా కె. లక్ష్మీకాంతారావు, గ్రీటర్స్ కమిటీ ఛైర్మన్ ఎం. సురేష్ తదితరులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కొనకళ్ళ సత్యకృష్ణప్రసాద్ తదితరులు హాజరుకానున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించనున్న నూతన కార్యవర్గ నేతలు మాట్లాడుతూ వాసవీ క్లబ్ కపుల్స్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గాన్ని పలువురు వైశ్య ప్రముఖులు అభినందించారు.

# గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లికి ధన్యవాదాలు

● కృష్ణాజిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బీరం వెంకటరమణ



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బీరం వెంకటరమణ తెలిపారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం మచిలీపట్నంలో ఉద్యోగ సంఘాల ముఖ్యనేతలు ఆయన్ను కలిశారు. ఉద్యోగుల సీనియారిటీ జాబితాలు విడుదల చేయాలని కార్యదర్శికి విన్నవించడం జరిగిందన్నారు. జాబితాలను తాము అడిగిన విధంగా విడుదల చేయడంపై హర్షం ప్రకటించారు. అసోసియేట్ అధ్యక్షులు వి.వి. రామారావు, ప్రధాన కార్యదర్శి కె. రాంబాబు, కోశాధికారి డివి నాగరవి, మహిళా అధ్యక్షురాలు రమణి తదితరులు ధన్యవాదాలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**నందిగామ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక రథం బజార్ వద్ద ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్త ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం, నందిగామ వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ రేఖాగుప్త న్యాయవాదిగా 4 పర్యాయాలు కౌన్సిలర్ గా, మేయర్ గా, పలు విశ్వవిద్యాలయాలు కార్యదర్శిగా, బిజెపి పార్టీలో పలు పెదవులను క్రమశిక్షణ,నిబద్ధత తో పని చేసిన రేఖాగుప్త పాటు ఢిల్లీ ఎన్నికల్లో పది స్థానాలలో ఆర్యవైశ్యులు గెలుపొందడం అభినందనీయమన్నారు. రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా, బిజెపి శ్రేణులకు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేశారు.

# పొలాల్లోకి దూసుకెళ్లిన ఆటో..



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామ శివారు లోని చెరువు కట్ట వద్ద ఆటో అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్ళింది పెనుగంచిప్రోలు నుండి గురువారం పరిటాల వేళ్ళు తున్న సమయంలో ఒక్కసారిగా అదుపుతాప్పడంతో ప్రమాదం జరిగింది, ప్రమాద సమయంలో ఆటో లో ఐదుగురు ప్రయాణి స్తున్నారు,గాయాలు అయిన క్ష త గా త్రు లను 108వాహనం లో సిబ్బంది ప్రభుత్వఆసుపత్రి కీ తరలించారు,

**IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**

I.P. No : 75 OF 2023

Between:

SHRIRAM FINANCE LIMITED., (Formerly Known as M/s. Shriram Transport Finance Company Ltd) Rep. by its GPA Holder Thoota Aravind

-------Petitioner

and

Gunja Bala Kiran & another

-------Respondents

To,

**Respondent No.2**

Somala Bharathi, W/o. Ganesh Ashok, Hindu, Aged about 33 Years, R/o. D.No: 6-1962, 1st Line, Sai Nagar, Narasaraopet, Guntur District.

Please take notice that the above Creditor I.P. Petition had filed against both of you and the same was pending before the Hon'ble court and this Hon'ble court ordered notice to you and posted the above Petition on 24.02.2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on 24.02.2025 at 10.30 A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)

**Battula Venkateswarlu**
**Advocate for Petitioner, Vijayawada.**
**7702342345**

## పెనుగంచిప్రోలు మేజర్ కాలువను పరిశీలించిన ఈఈ సంతోష్..



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మేజర్ కాలువలో నీటి ప్రవాహాన్ని గురువారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. వారిలో ఈ. ఈ. సంతోష్, డీ. ఈ. ఈ రాంబాబు, ఏ.ఇ.ఇ. గోపాల్, వైజ్ డీ సీ మన్నే నారాయణ, మరియు 3 –నీటి సంఘం ప్రెసిడెంట్ కర్ల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## శివాజీ స్మారక నాణెముల ప్రదర్శన



**పోడూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి,మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డగా ఖ్యాతి పొందిన ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం పోడూరులో జరిపారు. ఈ సందర్భంగా కొల్లాబత్తుల సూర్య కుమార్ భారత ప్రభుత్వం 1999లో విడుదల చేసిన శివాజీ స్మారక నాణెములను బుధవారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వై.వెంకన్న,నరసింహ శాస్త్రి, గుబ్బల హేమ తులసి,కోడి మోహన రాణి, సి.ఆర్.పి యస్. బుజ్జి అంగన్వాడీ కార్యకర్తల గ్రూప్ లీడర్ సూర్య కుమారి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని శివాజీకి నివాళులర్పించారు.

## పారిశుద్ధ్యం సరిగ్గా నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

● మండలంలో ఎస్ డబ్ల్యు పి సి షెడ్లు పరిశీలించిన డి ఎల్ పి వొ



**జి.కొండూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పారిశుద్ధ్యం సరిగ్గా నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డివిజనల్ పంచాయతీ అధికారి(డి ఎల్ పి వొ) జి ఎల్ ఎన్ వి రాఘవన్ అన్నారు.గురువారం అయన జి కొండూరు మండలం లోని వివిధ గ్రామాలలో ఎస్ డబ్ల్యు పి సి షెడ్లను పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వివరించారు.ప్రతి ఇంటి నుంచి వచ్చేవ్యర్థాలను సేకరించేందుకు డోర్ టు డోర్ ఖచ్చితంగా చేపట్టాలని ఆదేశించినారు. జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందిని నియమించాలని మరియు సిబ్బంది తక్కువగా ఉన్న పంచాయతీలో అవసరం మేరకు సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు.చెత్త ను వీధులలో, చెత్త కుప్పలో వేయకుండా ప్రజలకు అవగాహన కల్గించుటకు సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు.పారిశుధ్య నిర్వహణలో అవసరమగు ట్రై సైకిల్స్ మరియు క్లాప్ మిత్రలకు కావలసిన హ్యాండ్ గ్లౌజులు మరియు పరికరాలు సరిపడా లేనియెడల సత్వరమే కొనుగోలు చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు.గ్రామ పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా పారిశుధ్యం మరియు పరిశుభ్రత పద్దతుల ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు నూతన విద్యా విధానాలను అవగాహన చేసుకోవాలి



**పోడూరు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి మొదటి సైకిల్ ఆఖరి రోజు శిక్షణ కార్యక్రమంలో పోడూరు మండల విద్యాశాఖాధికారి–1 జి.విజయ కుమార్, మండలం విద్యాశాఖాధికారి–2 జి.వి.సూర్యనారాయణలు గురువారం పాల్గొని, విద్యా రంగంలో వస్తున్న మార్పులను వివరించి, పలు సూచనలను చేసి, అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన టి.యల్.యం ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కొల్లాబత్తుల సూర్య కుమార్, యన్.వి.యన్. నరసింహ శాస్త్రి, వై.వెంకన్న, కోడి మోహన రాణి, గుబ్బల హేమ తులసి, సి ఆర్ పి యస్.బుజ్జి మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం, ఆకుమర్రు
## గూడూరు మండలం
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.నిల్/2025** **తేది.20.02.2025.**

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, ఆకుమర్రు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025–26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.24.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్ మరియు స్విచ్ ఆన్/ఆఫ్, నిచ్చెన మోయుటకు ఒక వ్యక్తి కావలెను. | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- బొల్లా కృష్ణ కుమారి**
**సర్పంచ్**
**ఆకుమర్రు గ్రామ పంచాయితీ**

**సం/- జన్యావుల సుష్మా**
**కార్యదర్శి**
**ఆకుమర్రు గ్రామ పంచాయితీ**


## పట్టభద్రులారా అభివృద్ధికి ఓటెయ్యండి

● కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే కొండబాబు




**కాకినాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** పట్టభద్రులారా అభివృద్ధిని చూసి ఓటు వేసి,కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సాంబమూర్తి నగర్ నందు నిర్వహించిన కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం పాల్గొని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులను ఘన విజయం సాధించే విధంగా పట్టభద్రులు కృషి చేశారని,అదే స్ఫూర్తితో ఈ నెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన, భాజపా బలపరిచిన కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరా బత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, పట్టభద్రుల తరపున సమస్యల పరిష్కారానికి పేరా బత్తుల రాజశేఖరంను శాసన మండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జోసఫ్ బెన్నీ, ప్రతాప్ సిన్హా,సామ్యూల్ సాగర్,విక్టర్ సామ్యూల్, సురేంద్ర కుమార్, ఇస్సాకు రాజ్, విజయ్ కుమార్, జాన్ కిస్టోఫర్, సీరం ఇస్సాకు, స్టీఫెన్, కొల్లా బత్తుల అప్పారావు,ఫెలోషిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఉత్తర భారత దేశ రాష్ట్రాల యాత్ర



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** మారుతున్న జర్నలిజం సమకాలీన పరిస్థితులపై 'పెన్ ' ఆధ్వర్యంలో 10 రోజుల పాటు పాత్రికేయబృందం ఉత్తరభారత రాష్ట్రాల పర్యటన నిర్వహించారు.పర్యటనలో బాగంగా ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, హర్యాన, రాజస్థాన్ , గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటించారు. చారిత్రక, సామాజిక, ఆధ్యాత్మిక , సాంస్కృతిక అంశాలపై తమ అధ్యయనాన్ని కొనసాగించారు. ఈ సందర్బంగా విభిన్న రీతుల సంస్కృతులు, సంప్రదాయాలు వంటి అంశాలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ఆరావళి పర్వత శ్రేణులలో పాండవుల వనవాస కాలంలో వారిచే పూజలందుకున్న పురాతన మహాకాళి అమ్మవారి ఆలయ రాజస్థానీ సాంప్రదాయం అబ్బురపరిచింది. ఆలయ ప్రధాన నిర్వాహక స్వామీజీ ప్రేమ్ జీ తమ ట్రస్ట్ ప్రతినిధి ఛందమాల్ అగర్వాల్ లు మాట్లాడుతూ ఆలయ విశిష్టత, అమ్మవారి వైభవం కళ్ళకు కట్టినట్లు వివరించారు. అదే గ్రామం అమర్ సర్ పరిసర ప్రాంతాలలో విస్తరించిన పలు ఆధ్యాత్మిక కేంద్రాల్లో స్వామీజీల ఆధ్యాత్మికత, సనాతన సంస్కృతి, తపశక్తి కలిగిన పలువురు యోగులు పుణ్య మూర్తుల జీవన శైలిని ప్రతిబింబించేలా స్వామీజీలు ఆధ్యాత్మిక తీరుతెన్నులను పాత్రికేయుల బృందానికి వివరించారు. పలువురు పాత్రికేయులు ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాలనుంచి అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు. ప్రధానంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) రాష్ట్ర సంఘ నేతలు బడే ప్రభాకర్, నాగనబోయిన నాగేశ్వరరావు, తాడి రంగారావు, సింహాద్రి కృష్ణ ప్రసాద్, శివశ్రీ ,బద్దం సుమలత, లేబాక నాగేశ్వరరావు , రాజనాల వీరబాబు, అంబళ్ళ వెంకట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా వారి సేవలో ఎంపీ తనయుడు అనుదీప్....పంచకర్ల సురేష్



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం, పాంద్రక గ్రామంలోని సాయిబాబా ఆలయం లో పూజా కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి తనయుడు అనుదీప్ మరియు జనసేన పార్టీ పెడన నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సురేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం వీరు ఇరువురు అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమం లో ఆలయ కర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అదాలత్ వినియోగదారుల అవగాహన సదస్సు

**కంకిపాడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** విద్యుత్ అదాలత్ మరియు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ గుణదల డి. ఈ పి. హరిబాబు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుణదల డివిజన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు సి. జి. ఆర్.ఎఫ్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ ఎస్ విక్టరీ ఇమాన్యులు సమక్షంలో కంకిపాడు లోని రాయల్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం విద్యుత్ అదాలత్ మరియు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారులు తమ యొక్క దీర్ఘకాలిక సమస్యలను, పరిష్కారం కానీ సమస్యల పై పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ వినియోగదారులు పాల్గొని సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపిద్దాం





**కంకిపాడు,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన అలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ కంకిపాడు గ్రామానికి చెందిన కూటమి ప్రతినిధులు పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఆలపాటిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూనిట్ ఇంచార్జ్ కాకుమాను రమేష్, కూటమి ప్రతినిధులు అన్నే రామారావు, కొండ నాగేశ్వరరావు, శ్రీను, విక్రం, రాచూరి చిరంజీవి, రమణ, రాజు, కోటయ్య, రమేష్, కోన నాని, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లిలో ఆటల పోటీలు..

● నూజివీడు సబ్ జోన్ ఆటల పోటీల ఏర్పాట్లు పూర్తి



**ఆగిరిపల్లి,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగిరిపల్లి లో సబ్జోన్ ఆటల పోటీల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ప్రధానోపాధ్యాయుని పి. పుష్పలత తెలిపారు.కబడ్డి, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ కు 'కోర్టులు రెండు చొప్పున పూర్తి చెయ్యడం జరిగిందని తెలిపారు. అద్లెటిక్స్ కు ట్రాక్ కూడా రెడీ చెయ్యిటంజరిగినది అని తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్,షాట్ పుట్, డిస్కస్ త్రో కోర్టులకూడా రెడీ చేశామని, ఈ రోజు క్రీడాకారుల ఆటల డ్రాషీట్లు వేయటం జరిగినది అని తెలిపారు. గౌరవనీయులు మంత్రి వర్యులు శ్రీ పార్ధ సారధి గారు ప్రారంభిస్తారని తెలిపారు. ఆగిరిపల్లి మండల ఇన్ఛార్జి శివ నాగేంద్రరావు పర్యవేక్షణ లో వ్యాయామ ఉపాధ్యాయులు సుగుణ రావు, ఉమా ఉహేశ్వరి,నాగరాజు, రవీంద్ర,నాగేశ్వర రావు, సతీష్, సుధాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గుడివాడ ఏజికే మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులతో పాఠ్యాంశాలు వారి అభిరుచులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'నాకు సాధ్యమే' కార్యక్రమం ద్వారా బాల్యంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహోన్నత వ్యక్తుల గాధలను అర్థం చేసుకుని వారిని మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను క్షుణంగా చదివి అర్థం చేసుకున్నప్పుడే భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో రాణిస్తారన్నారు. నోట్స్ లను బట్టిపట్టే విధానానికి స్వస్తి పలకాలని పార్టీ పుస్తకాలను చదువుకునే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్యంలో అనేక కష్టాలు ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న సచిన్ టెండూల్కర్, జెఆర్డి టాటా వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బట్టి పట్టే విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కళాశాలలో చదువు కోకుండా ప్రైవేట్ గా డిగ్రీ పాసై ఐఏఎస్ సాధించిన తన తోటి మిత్రుని గాదను విద్యార్థులకు వినిపించి, కార్పొరేట్ పాఠశాలలోనే చదివితే ఐఏఎస్ సాధించగలమని అపోహను విడనాడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉద్యోగులు కేంద్ర సర్వీసులలో అత్యున్నత స్థాయిలో ఉన్నారని కలెక్టర్ డీకే బాలాజీ ఈ సందర్భంగా విద్యార్థులతో అన్నారు.

## శివరాత్రికి ఆలయాల ముస్తాబు

**గుడివాడ,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** కృష్ణ జిల్లా గుడివాడ పట్టణం, గౌరీ శంకర పురంలో వేంచేసియున్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం నందు 25 నుండి 27వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడే వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు అనగా వార్షిక శ్రీ మహా శివ రాత్రి మహోత్సవములు సందర్భముగా దేవదాయ శాఖ అధికారులసూచనల మేరకు కార్యనిర్వహణాధికారి వారి పర్యవేక్షణలో గుడులవాడ గా ప్రసిద్ధిచెందిన గుడివాడ లో గల శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ప్రాంగణం అంతయు అత్యంత సుందరికరణముగా ఉండు విధముగా భక్తులకు శ్రీ స్వామి అమ్మ వార్లు దివ్య దర్శనం అత్యంత మనోహరముగా కనులార తిలకించు విధముగా మౌళిక ఏర్పాట్లు చేయబడుచున్నవి అని,దేవస్థాన అంతయు రంగులు సున్నములు వేయుట మరియు భక్తులకు అవసరమగు మౌలిక సదుపాయములు అయిన క్యూ లైన్స్, త్రాగునీరు, ఉచిత మరియు శీఘ్ర దర్శనం లను ఏర్పాటు చేయడమైనది అని, దేవస్థాన ప్రాంగణం అంతయు పరిసుభ్రముగా ఉండు విధముగా మరియు అంటురోగములు ప్రభలకుండా ఉండు నిమిత్తం మునిసిపల్ శాఖ అధికారుల సహాయ సహకారములతో ఏర్పాట్లు చేయబడుచున్నవి అని, ఏ విదమైన అవంచానియ ఘటనలు జరుగకుండా మరియు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండుటకు పోలీస్ శాఖ అధికారుల ద్వార ముందస్తు చేర్యలు తీసుకోన బడుచున్నవి అని, దేవస్థాన ప్రాంగణము అంతయు అత్యంత సుందరముగా ఉండు నిమిత్తం విద్యుత్ అలంకరణలు గావిన్చాబడుచున్నవి అని, భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం త్వరితగతిన జరుగువిధముగా ఏర్పాట్లు మరియు టికెట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయబడుచున్నవని, సమాచారము నిమిత్తం ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు మరియు ఉచిత, అమ్మక ప్రసాదములకు కౌంటర్లు ఏర్పాటు చేయబడుచున్నవి.

## తారాస్థాయికి చేరిన ఎమ్ ఎల్ సి ఎన్నికల ప్రచారం

● నందిగామలో కాగిత విస్తృత పర్యటన



**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** శాసనమండలి ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. 4600 ఓట్లు వున్నాయి. వీటిని తమకు అనుకూలంగా మలుసుకునేందుకు శాసనమండలి అభ్యర్థులు ముఖ్యంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు పలుకుతున్న టీడీపీ నాయకులు నియోజకవర్గం లో విస్తృత పర్యటన చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నాడు పెడన మండలం నందిగామ గ్రామంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. పట్టభద్రులైన వాటర్లను స్వయంగా కలుసుకొని ఆలపాటి గెలుపుకు సహకారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టుముక్కల రఘురామ రామరాజు జెడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ పంచాయతీ ఉప సర్పంచ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు ఇతర నాయకులు అనగాని అంకాలరావు యరగాని నాగరాజు సొంటి రాము జన్ను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన మొదటి విడత అంగన్వాడీ వర్కర్ల శిక్షణా కార్యక్రమం.



**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** అంగన్వాడి వర్కర్లకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు (జ్ఞానజ్యోతి) కార్యక్రమం లో భాగంగా గత 3 రోజులుగా పెడన లోని స్థానిక బంగ్లా స్కూల్లో నిర్వహిస్తున్న మొదటి విడత శిక్షణా కార్యక్రమం గురువారం ముగిసినట్లు ఎమ్ ఈ వో హరనాథ్ తెలిపారు. శిక్షణా ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ లో పిల్లల సమగ్ర అభివృద్ధిని పెంపొందించే వివిధ అంశాలపై గత 3 రోజులుగా జరిగిన మొదటి విడత శిక్షణా కార్యక్రమం ముగిసింది అని అన్నారు. సి డి పి వో సముద్రవేణి గారు మాట్లాడుతూ మొదటి విడత లో జరిగిన ఈ శిక్షణలో శిశు సంరక్షణ మరియు విద్య నూతన విద్యా విధానం శిశువుల మెదడుపై ప్రభావితం చేసే అంశాలు శారీరక భాష మరియు మేధాభివృద్ధి కృత్యాలు వంటి తదితర అంశాలపై కృత్యాధర బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.వివిధ రకాలైన బోధన అభ్యసన సామాగ్రి ని కూడా అంగన్వాడీ వర్కర్లు తయారుచేసారు. సుపర్వైసర్లు కల్పవల్లి శ్రావణి కుమారి ఉపాధ్యాయులు హనుమంత రావు శ్రీమన్నారాయణ లు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించిన ఈ శిక్షణకు 86 మంది అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు. రెండవ విడత శిక్షణ శనివారం నుండి ప్రారంభమై సోమ మంగళవారాల్లో ముగిస్తుందని మండల విద్యాశాఖ అధికారి హరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జోగి రమేష్ కారును నేనే అడ్డుకున్నాను

●చంద్రబాబు ఇంటిపై దాడి సంఘటనలో ప్రత్యక్ష సాక్షి గొట్టుముక్కల ఆసక్తికర వ్యాఖ్యలు



చంద్రబాబు నాయుడుతో గొట్టుముక్కల రఘురామరాజు

**పెడన,ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై అప్పటి మంత్రి జోగి రమేష్ వర్గీయులు చేసిన దాడి సంఘటనపై ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు గురువారం నాడు నందిగామలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆరోజు మూకుమ్మడిగా చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు దాడికి వస్తున్న రమేష్ కారును తాను తొలిసారిగా అడ్డుకున్నానని అన్నారు. కారు మీద తాను దాడి చేశానని కూడా ఆయన అన్నారు. వెంటనే జోగి రమేష్ తనపై సీరియస్ అయ్యారని వివరించారు. తాను కారును అడ్డుకోకపోతే వారు మరింత ముందుకు వెళ్లేవారని ఆనాటి సంఘటనను గుర్తు చేసుకున్నారు. తనమీద అప్పటి ప్రభుత్వం 12 కేసులు పెట్టిందని అన్నారు. నాలుగు కేసులు కొట్టివేశారు అని తెలిపారు. ఒక సంఘటనలో తన నడుము విరిగిపోగా సర్జరీ చేయించుకున్నానని గుర్తు చేసుకున్నారు. కొసమెరుపు ఏంటంటే చంద్రబాబు నాయుడు ఇంటి మీదకి దాడికి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జోగి రమేష్ ఆ తర్వాత మంత్రి కాగా దాడికి అడ్డు వెళ్లిన రఘురామరాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది.

## పిల్లలను భాషాభివృద్ధి పెంచటమే ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి కోర్సు



**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 20 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలోని అంగన్వాడీ టీచర్లకు గత రెండు రోజులుగా జరుగుతున్న ఎఫ్ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణా కార్యక్రమాన్ని ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ మురళి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్లో భాషాభివృద్ధిని పెంపొందించడానికి కథలు సంభాషణలు బాగా ఉపయోగపడతాయని మనం రోజువారి చేసే చిన్న చిన్న పనులు వారి యొక్క శారీరకాఅభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ యొక్క ప్రధాన ఉద్దేశమైన ఆటపాటలతో పిల్లల్లో ఐదు ప్రధాన జ్ఞాన రంగాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా ఉపాధ్యాయులు అంకం వెంకటేశ్వరరావు ఎన్ డేవిడ్ రాజు, సతీష్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ జి రాగమయి లు వ్యవహరించగా ఏలూరు ఏఎంఓ రెడ్డి రామారావు పర్యవేక్షణ చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188